


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

యువగళం హామీ మేరకు..
**మిషన్ రాయలసీమ సాకారం** 5
- ఏడాదిలోగా హైకోర్టు బెంచి ఏర్పాటుకు ప్రజాప్రభుత్వం కృషి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ..

## ఎన్టీపీసీ రూ.1,87,000 కోట్ల భారీ పెట్టుబడి

- రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రాజెక్టులు
- వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ. 20,620 కోట్ల ఆదాయం
- లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- NGEL - NREDCAP మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు
- రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో కీలక అడుగు: సీఎం చంద్రబాబు

2

## కర్నూలులో హైకోర్టు బెంచ్



- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు
- అసెంబ్లీ తీర్మానాన్ని హైకోర్టు, కేంద్రానికి పంపుతాం
- లోకాయుక్త, హెచ్ఆర్సీ కర్నూలులోనే ఉంటాయి
- యువగళం హామీ మేరకు మిషన్ రాయలసీమను సాకారం చేస్తాం
- సీమ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు
- మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడారు
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉంది..
- శాసన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

2

## శాంతిభద్రతలుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు

- గంజాయిపై గత ప్రభుత్వం సమీక్షించిందే లేదు
- గంజాయి బ్యాచ్‌లు చెలరేగిపోయిందందుకే..
- తల్లి చెల్లిని అవమానించనవాళ్లకు జగన్ సపోర్ట్
- అసభ్య పోస్టులు చూస్తే మనసు వికలమవుతుంది
- పేటీయం బ్యాచ్‌తో సోషల్ మీడియాలో ఆర్గనైజ్డ్ క్రైమ్
- ఈ పరిస్థితికి గత పాలకులే కారణం..
- పోలీస్ శాఖను బలోపేతం చేస్తున్నాం..
- త్వరలో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ
- రాష్ట్రంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ క్యాంపస్ ఏర్పాటు
- భూ అక్రమాలకు ఎవరు పాల్పడినా జైలుకు పంపుతాం
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు

4

లోపలి పేజీల్లో..

**పెన్షన్ దారులకు వెసులుబాటు**
- రెండు నెలపాటు వరుసగా తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి మొత్తం చెల్లింపు
- అధికారికంగా ఉత్తర్వులు
- మంత్రి కొండపల్లి వెల్లడి
11

**చెత్త పన్ను రద్దు**
- బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం
- వసూళ్లు, కాంట్రాక్టుల్లో అవినీతిపై విచారణ
- మంత్రి నారాయణ
7

**పౌరసరఫరాల హమాలీల కూలి రూ.3 పెంపు**
- ప్రస్తుతం క్వింటాలుకు రూ.25, ఇక నుంచి రూ.28
- భవిష్యత్తులో మరింత మేలు చేస్తాం: మంత్రి నాదెండ్ల
10

**త్వరలో నూతన టెక్స్‌టైల్ పాలసీ**
- చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాం
- అసెంబ్లీలో మంత్రి సవిత
6

గత ప్రభుత్వంలో ఐటీ కంపెనీల్లోనూ..

## వాటాలు అడిగారు!



- ఐదేళ్లలో 5లక్షల ఐటీ ఉద్యోగాలు లక్ష్యం
- కేంద్ర డేటా పాలసీ ఖరారైతే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు
- 3నెలల్లో విశాఖపట్నంలో టీసీఎస్ కార్యకలాపాలు
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

6

గత ప్రభుత్వ వేధింపులతో..

## పరిశ్రమల పరార్

- ఐదేళ్లలో తేలేని పరిశ్రమలను ఒక్క కేబినెట్ మీటింగ్‌లోనే క్లియర్ చేశాం
- ఎలక్ట్రానిక్స్ రంగంలో 5లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా నూతన పాలసీ
- ఎలక్ట్రానిక్స్, డేటా పాలసీలపై అసెంబ్లీలో మంత్రి లోకేష్ ప్రకటన

5



6

విద్యార్థులపై ప్రయోగాలు వద్దు..

## ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

- వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులను కోరిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్

## మత్స్యకారులకు అన్ని విధాలా చేయూత



- మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం
- ప్రపంచ మత్స్య దినోత్సవంలో మంత్రి అచ్చెన్నాయుడు

7

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం



- సీమను అన్ని రంగాలలో అగ్రభాగాన నిలబెట్టడమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ఉద్ఘాటన
- హైకోర్టు బెంచ్ ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీ, మండలి ఏకగ్రీవ ఆమోదం

8

## తల్లి, చెల్లిని హింసించి నంగనాచి కబుర్లా?

- బంధాల గురించి జగన్ మాట్లాడితే మారీచుడి కథ గుర్తొస్తోంది
- సీఎం కుర్చీ కోసం తండ్రి శవం పక్కన రాజకీయాలు చేయలేదా?
- చంద్రబాబు కుటుంబం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు
- కక్షసాధింపులో భాగంగానే స్కిల్ కేసులో బాబు అరెస్టు
- అందుకు కారకులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సూత్రధారులు జగన్, సజ్జల, కొల్లిపై విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్



8

## టీడీపీ తరపున పోటీ చేసినందుకు కేసులు

- అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కళావతి వేధింపులకు గురిచేసింది
- ప్రజావినతుల కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఫిర్యాదు
- వైసీపీ ప్రభుత్వం ఎత్తిపోతలను ఆపిందని రైతుల గోడు



- తమ్ముడు చేయి విరగ్గొట్టి వేధిస్తున్నాడని అక్క ఆవేదన
- అర్జీలు స్వీకరించిన నేతలు పట్టాభిరామ్, మల్లెల రాజశేఖర్‌గౌడ్

9

చైతన్యరథం

## రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ..

# ఎన్టీపీసీ రూ.1,87,000 కోట్ల భారీ పెట్టుబడి

- రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రాజెక్టులు
- వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ. 20,620 కోట్ల ఆదాయం
- లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- NGEL - NREDCAP మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు
- రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో కీలక అడుగు: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైంది. మహారత్న సంస్థల్లో ఒకటైన ఎన్టీపీసీ తన 'ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గురువారం ఏపీ సచివాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) – ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగింది.

### రాష్ట్రానికి భారీ లబ్ధి

ఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు ఎన్జీఈఎల్ రూ.1,87,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా దాదాపు రాష్ట్రంలో 1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. అలాగే రానున్న 25 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.20,620 కోట్ల లబ్ధి రాష్ట్రానికి వివిధ రూపాల్లో చేకూరనుంది.

### పునరుత్పాదక విద్యుత్ రంగానిదే భవిష్యత్: ముఖ్యమంత్రి

ఈ ఒప్పందం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిని చేసే క్రమంలో కీలక అడుగు అన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ ను 2027 ఏప్రిల్, మే నాటికి పూర్తి చెయ్యాలని సీఎం అన్నారు. కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి, 35 గిగావాట్ల పవన శక్తి, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ (మిలియన్ మెట్రిక్ టన్ పర్ యానం) గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ లక్ష్యంతో రాష్ట్ర ఇంధన మౌలిక అవసరాలు తీరడమే కాకుండా, రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగం విషయంలో ఎంతో నిబద్ధతతో, ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామన్నారు.

### ప్రాజెక్టుల రాకతో ప్రాంతాల అభివృద్ధి

ఎన్జీఈఎల్-ఎన్ఆర్ఈడీసీఏపీ సంయుక్త భాగస్వామ్యంతో 25గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన, హైబ్రిడ్ సిస్టమ్‌ల ఇంధన ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ఎన్టీపీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ వంటి ఉత్పన్నాలను తగిన పద్ధతుల ద్వారా 0.5ఎంఎంటీపీఏ ఉత్పత్తి చేయడంపై దృష్టిసారిస్తుంది. అదనంగా,రాష్ట్రంలోని అనువైన ప్రదేశాల్లో 10 గిగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

ఈ ఒప్పందం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎన్టీపీసీ గ్రీన్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ గురుదీప్ సింగ్, ఎన్జీఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ సారంగపాణి,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు
- అసెంబ్లీ తీర్మానాన్ని హైకోర్టు, కేంద్రానికి పంపుతాం
- లోకాయుక్త, హెచ్ఆర్సీ కర్నూలులోనే ఉంటాయి
- యువగళం హామీమేరకు మిషన్ రాయలసీమను సాకారం చేస్తాం
- సీమ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు
- మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాడారు
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉంది..
- శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం



అమరావతి (చైతన్య రథం): ఎన్నికల ముందు కూటమిచ్చిన హామీమేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశాన్ని కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. హైకోర్ట్ బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు.

### లోకాయుక్త, హెచ్ఆర్సీ కార్యాలయాల తరలింపు ఉండదు

'లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు. అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయలసీమ ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్‌ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ పడుతుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్‌పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి. ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్‌పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిర్‌పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్‌పోర్టులు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు వివరించారు.

### ఎడ్యుకేషన్ హబ్‌గా సీమను మార్చుతాం

రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐసర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సీడీ ఇచ్చాం.. కానీ గత ప్రభుత్వం దాన్నీ రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్‌ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్‌వేర్ హబ్‌గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలును బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## సంఖ్యాబలం లేకపోయినా పీఏసీ ఎన్నికలో వైసీపీ నామినేషన్

### - నేడు అసెంబ్లీ కమిటీ హాల్‌లో పోలింగ్

అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీలో ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) ఎన్నికపై ఎన్డీఏ పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పీఏసీ ఎన్నికలో సంఖ్యాబలం ప్రకారం వెళ్లాలని ఎన్డీఏ పక్షాలు నిర్ణయించాయి. పీఏసీ సభ్యత్వానికి అసెంబ్లీ నుంచి ఎన్డీఏ తరఫున తొమ్మిది మంది ఎమ్మెల్యేలు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే వైసీపీ తరఫున పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నామినేషన్ వేశారు. ఎన్డీఏ నుంచి 9 మంది, వైసీపీ నుంచి ఒకటి కలిపి మొత్తం 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. తొమ్మిది నామినేషన్‌లు మాత్రమే దాఖలైతే పీఏసీ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవం అయ్యేది. ఒక్కో పీఏసీ సభ్యత్వానికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు బలం అవసరం. కానీ నామినేషన్ దాఖలు చేసిన వైసీపీకి ప్రస్తుతం 11 మంది మాత్రమే సభ్యులు ఉన్నారు. వైసీపీ నుంచి ఒకరు నామినేషన్ వేయడంతో ఎన్నిక అనివార్యంగా మారింది.

వైసీపీ సభ్యుడు నామినేషన్ ఉపసంహరించుకోని పక్షంలో అసెంబ్లీ కమిటీ హాలులో శుక్రవారం పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలో సభ జరిగే సమయంలోనే పోలింగ్ నిర్వహించనున్నారు.

తెలుగుదేశం తరపున పీఏసీ సభ్యత్వానికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నామినేషన్లు వేశారు. జనసేన తరపున పులపర్తి రామాంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ తరపున విష్ణుకుమార్ రాజు నామినేషన్ వేశారు. వైసీపీకి తగినంత సంఖ్యాబలం లేకపోవటంతో ఎన్డీయే అభ్యర్థుల ఎన్నిక లాంఛనం కానుంది.


ప్రజాపద్దుల కమిటీలో మొత్తం 12 మంది సభ్యులు ఉంటారు. శాసనసభ నుంచి 9మంది, మండలి నుంచి ముగ్గురు ఉంటారు. శాసనసభ్యుల నుంచే చైర్మన్ నియమితులవుతారు. శాసనసభ స్పీకర్ ఈ నిర్ణయం తీసుకుంటారు. గత శాసనసభలో ప్రతిపక్ష తెలుగుదేశానికి ఒక్క సభ్యుడినే ఎన్నుకునేంత బలం ఉంది. దీంతో పయ్యావుల కేశవ్‌కు సభ్యుడిగా అవకాశం దక్కింది. సంప్రదాయం ప్రకారం ఆయననే చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం ప్రతిపక్ష వైసీపీ నుంచి ఒక్క సభ్యుడూ ఎన్నికయ్యే ఆస్కారం లేకపోవడంతో ఈ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే ఆసక్తికర చర్చ జరుగుతోంది. వైసీపీకి ఉన్న సంఖ్యాబలం ప్రకారం పీఏసీ సభ్యుడిగా ఎన్నికయ్యే అవకాశం లేనందున.. కూటమి నుంచి వచ్చిన తొమ్మిది మంది సభ్యుల్లోనే ఒకరికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చే అవకాశం ఉంది.

### ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## పండుగ కానుకలు - పేదల పెన్నిధి చంద్రన్న

1. పేద ప్రజలు పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫాలు అందించారు మన చంద్రన్న
2. 6 రకాల సరుకుల కానుక ఉచితంగా అందించారు.
3. ఇందులో అర కిలో బెల్లం, కిలో గోధుమ పిండి, 100 గ్రా. నెయ్యి, అర కిలో కందిపప్పు, అర లీటర్ పామాయిల్, అర కిలో శెనగలు



# శాంతిభద్రతలుంటేనే
# రాష్ట్రానికి పెట్టుబడులు

- గంజాయిపై గత ప్రభుత్వం సమీక్షించిందే లేదు
- గంజాయి బ్యాచ్‌లు చెలరేగిపోయిందందుకే..
- తల్లీ చెల్లిని అవమానించనవాళ్లకు జగన్ సపోర్ట్
- అసభ్య పోస్టులు చూస్తే మనసు వికలమవుతుంది
- పేటీయం బ్యాచ్‌తో సోషల్ మీడియాలో ఆర్గనైజ్డ్ క్రైమ్
- ఈ పరిస్థితికి గత పాలకులే కారణం..
- పోలీస్ శాఖను బలోపేతం చేస్తున్నాం..
- త్వరలో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ
- రాష్ట్రంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ క్యాంపస్ ఏర్పాటు
- భూ అక్రమాలకు ఎవరు పాల్పడినా జైలుకు పంపుతాం
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం



అమరావతి (చైతన్య రథం): దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా.. శాంతి భద్రతలు పరిఢవిల్లినచోటే అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ప్రశాంతత ఉంటుంది. భయపడుతూ బతికితే చోట అభివృద్ధి సాగదు. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమలు రావాలంటే పెట్టుబడులు రావాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం శాసన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. 'ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే పటిష్ట చర్యలు, చట్టాలు అవసరం. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటే తప్ప పెట్టుబడులు రావని ఆలోచించి తరతమ లేకుండా ఫ్యాక్షన్‌ను అణచేశాం' అన్నారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా చిరునామాగా ఏపీ పేరు వినిపించేదని అంటూ, ముంద్రా పోర్టుకు ఏపీ అడ్రస్‌తో డ్రగ్స్ వచ్చాయని, దీనిపై నిరసన తెలిపితే టీడీపీ కార్యాలయంపై దాడి చేశారన్నారు. గంజాయిపై ఏనాడూ సమీక్ష చేయకపోవడంతో స్వేచ్ఛదొరికి గంజాయిని విచ్చలవిడిగా పండించారని, గంజాయి విక్రేతలూ రాష్ట్రంలో పెరిగారన్నారు. గంజాయి తీసుకున్న వారికి తల్లి, చెల్లికి వ్యత్యాసం తెలీదని, ఏ నేరం జరిగినా గంజాయి మత్తులోనే చేస్తున్నారన్నారు. కాలేజీల పరిసరాల్లోకీ గంజాయి వెళ్లిందంటూ, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుపడిన వారిని మార్చాలంటే కష్టమవుతుందని, ఇదొక దురదృష్టకర పరిణామమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

సోషల్ మీడియాలో అనుచిత భాషతో పోస్టులు పెడుతున్నారు. ఎప్పుడు ఎవరిపై ఏ ఆర్టికల్ వస్తుందో తెలీదు. తల్లి, చెల్లిపై అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టినవారిని జగన్ ప్రోత్సహించారు. వర్రా రవీందర్ రెడ్డి ఒక నేరస్తుడు. షర్మిల రాజశేఖర్‌రెడ్డి బిడ్డకాదు విజయమ్మ బిడ్డ మాత్రమేనని పోస్టులు పెట్టాడు. ఇంకా నోటితో చెప్పలేని భాషతో పోస్టులు పెట్టాడు. ఇలాంటి దారుణమైన పోస్టులు పెట్టిన వ్యక్తిని సమర్థిస్తూ... అతని పేరుతో తప్పుడు పోస్టులు పెట్టారని వెనకేసుకొచ్చాడు. వర్రా రవీందర్‌రెడ్డి పోస్టుల వెనక అవినాష్ రెడ్డి, అతని పీఏ ఉన్నారని, అరెస్టు చేయాలని షర్మిల కోరింది. తనపై అసభ్యంగా పోస్టులు పెట్టారని బాధితురాలే చెప్తుంటే ఇంకా సమర్థిస్తున్నారు' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మహిళ, హోంమంత్రి అనితపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, డీజీపీ, ఉప ముఖ్యమంత్రి అంటే లెక్కలేకుండా ప్రవర్తించారని చంద్రబాబు గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్‌పై పెట్టిన పోస్టులు చూస్తే మనసు వికలమవుతుంది, బాధ కలుగుతుంది. ప్రజలకు సేవ చేయాలని వచ్చి అవమానాలు పడటమేంటన్న బాధ కలుగుతోందన్నారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు, వ్యాఖ్యలు చేస్తున్నారు. పేటీయం బ్యాచ్‌ను పెట్టుకుని ఆర్గనైజ్డ్‌గా ఇవన్నీ చేస్తున్నారు. డిజిటల్ కార్పొరేషన్‌లో సొంత మనుషులను పెట్టి సోషల్ మీడియాలో పని చేయించుకున్నారు. వాళ్లే తెలివిగలవాళ్లు, ఆటలు సాగుతాయని అనుకున్నారు. ఇక ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏంచేయాలో చేసి చూపిస్తా. పటిష్ట చట్టాలు తెచ్చి నేరస్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం అని చంద్రబాబు హెచ్చరించారు.

'భూమి సమస్య చాలా సున్నితమైంది. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమే భూమికీ, యజమానికీ ఉంటుంది. రెండు సెంట్ల భూమి కోసం ఎన్నో పోరాటాలు చేసిన సందర్భాలు చూశాం. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా ల్యాండ్ మాఫియాను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చింది. 2023 జీవో నంబర్ 512 ద్వారా ఈ చట్టం తెచ్చారు. ఈ చట్టం ఒక కుట్ర... రాజ్యాంగ విరుద్ధం. దీంతో మోసాలకు అక్రమాలకు తెరతీశారు. జ్యుడీషియల్ అధికారాలు తొలగించారని' చంద్రబాబు వ్యాఖ్యానించారు. సెక్షన్ 38 ప్రకారం సివిల్ జడ్జి అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారు. ఎవరినైనా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అధికారిగా పెట్టుకునేలా చట్టంలో పేర్కొన్నారు. అంటే సాక్షిలో పని చేసే గుమస్తాలను అధికారులుగా పెట్టాలని చూశారు. రెవెన్యూ రికార్డులో పేరు మార్పు చేయాలంటే ఆ యజమానికి నోటీసు కూడా ఇవ్వడానికి అవకాశం లేకుండా నేరుగా హైకోర్టులో తేల్చుకునేలా చేశారు. సామాన్యులు కోర్టులు చుట్టూ తిరగగలరా? టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఎవరినైనా నియమించుకోవచ్చని పేర్కొన్నారు. ఇవన్నీ చూశాక సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేశామని చంద్రబాబు వివరించారు. 'నాకు వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించినవే. అందుకే కఠినమైన చట్టాన్ని తెస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేశాక యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. ఎక్కడ భూమి కబ్జా చేసినా ఈ చట్టం అమలవుతుంది. భూమి కబ్జాకు ప్రయత్నించినా బెదిరించినా ఈ చట్టం ప్రకారం శిక్షిస్తాం. ల్యాండ్ కబ్జా చేయలేదని వారే నిరూపించుకోవాలి అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ల్యాండ్ గ్రాబింగ్ చేస్తే బయటకు కూడా రాలేరు. అక్రమాలకు పాల్పడ్డారని తెలిస్తే భూమి పోవడంతో పాటు, చట్ట ప్రకారం జైలుకు కూడా వెళ్తారని హెచ్చరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని, పీడీ యాక్టుకు కూడా పదును పెడుతున్నామని, పకడ్బందీగా చట్టం ఉంటేనే ఆక్రమణదారులు భయపడతారని సీఎం చంద్రబాబు అన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడ్డవారిని 6 నెలల్లోనే శిక్షిస్తామని, కల్తీ విత్తనాలు అమ్మినా, ఇసుక అక్రమాలకు పాల్పడినా, బియ్యం మాఫియాకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు.

పర్యాటకులు రావాలంటే రాష్ట్రంలో భద్రత ఉండాలి. గత ప్రభుత్వంలో విదేశాల నుండి ఒక మహిళ వస్తే నెల్లూరులో కిడ్నాప్ చేసినా పట్టించుకోలేదు. నాలెడ్జ్ ఎకానమీకి ఏపీ చిరునామా కావాలంటే శాంతిభద్రతలు ముఖ్యం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2024 విజన్ సాకారం కావాలన్నా శాంతిభద్రతలు ఉండాలని చంద్రబాబు అన్నారు. 'పోలీస్ వ్యవస్థకు మచ్చ తెచ్చిన వారిని శిక్షిస్తాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ఊరుకోం. పోలీసులు ప్రజాహితం కోసం పని చేయాలి. దేశంలోనే మొదటిసారి బాడీ ఓన్ కెమెరాలు తీసుకొచ్చాం. రాబోయే రోజుల్లో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం. త్వరలోనే 6,100 పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తాం. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.60 కోట్లు కూడా విడుదల చేశాం. మేము ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వినియోగించలేదు. వాటిని మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తాం. పోలీసు వాహనాలు కూడా నడిచే పరిస్థితి లేకుండా పోయింది. పర్యటనల కోసం గతంలో బలవంతంగా కార్లు లాక్కున్న పరిస్థితులు చూశాం. 2,812 వాహనాల కొనుగోలుకు రూ.281 కోట్ల నిధులు మంజూరు చేశాం. పోలీసు వాహనాలకు కనీసం పెట్రోల్ డబ్బులు కూడా ఇవ్వలేదు. అందుకే నాలుగు చక్రాల వాహనాలను 150 లీటర్ల నుండి 300 లీటర్లు డీజిల్, ద్విచక్ర వాహనాలకు 25 లీటర్ల నుండి 50 లీటర్లకు పెట్రోల్ వినియోగాన్ని పెంచాం. పోలీసులకు రూ.859 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారు. వాటిని త్వరలోనే విడుదల చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. వెల్ఫేర్ ఫండ్‌కు రూ.20 కోట్లు విడుదల చేశామని, అమరవీరుల స్థూపం నిర్మాణానికి రాజధానిలో 5 ఎకరాలు కేటాయిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

'ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం. ఎఫ్ఎస్ఎల్‌ను తుళ్లూరులో రూ.152 కోట్లతో పనులు ప్రారంభిస్తే దాన్ని కూడా పూర్తి చేయలేదు. త్వరలోనే మేము దాన్ని పూర్తి చేస్తాం. రీజియన్ ఎఫ్ఎల్ఎస్‌ను అనంతపురం, తిరుపతి, రాజమండ్రిలో ఏర్పాటు చేస్తాం. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ రాజధానిలో ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్‌ను ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ద్వారా పర్యవేక్షిస్తామని చంద్రబాబు అన్నారు.

వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో సాక్షిలో గుండెపోటుతో చనిపోయారని కథనం నడిపారు. ఎవరైనా హత్య జరిగిందని తెలిస్తే వెంటనే వచ్చేస్తారు. కానీ తీరిగ్గా సాయంత్రం రోడ్డు మార్గాన వచ్చారు. అక్కడి సీఐని మేనేజ్ చేశారు. రక్తం మరకలు కనబడకుండా బాత్రూమ్ క్లీన్ చేసి వెంటనే ఫ్రీజర్‌లో తెచ్చి పెట్టారు. గుండెపోటుతో చనిపోయారని విజయసాయిరెడ్డి కూడా చెప్పారు. సునీతారెడ్డి పోస్టుమార్టమ్ చేయాలని అడగ్గా, అప్పుడు నెత్తిపైన గొడ్డలి వేట్లు ఉన్నాయని తేలింది. మళ్లీ మరుసటి రోజు సాక్షిలో మాత్రం నారాసుర రక్తచరిత్ర అని నేను హత్య చేయించినట్లు రాశారు. ఇలాంటి పని ఎవరైనా చేయగలరా? కోడికత్తితో పొడిపించుకని సింపతీ పొందాలని చూశారు. విజయవాడలో గులకరాయితో కొట్టించుకున్నారు. ఏంటీ ఈ డ్రామాలు.? ఇలాంటి రాజకీయాలు నా జీవితంలో చూడలేదు' అని చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు.

రాజకీయ ముసుగులో నేరాలు చేయాలని చూస్తే ముసుగు తీసి నేరస్తులుగా చూపిస్తా. మేము తప్పులు చేస్తే చెప్పండి. విని సరిచేసుకుంటాం. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ఆటలు సాగవు. మృగాలకంటే హీనంగా కొందరు ప్రవర్తిస్తున్నారు. ఇలాంటివి చూసినప్పుడు ఏం చేయాలన్నా చట్టం కట్టేస్తోంది. ఇలాంటి వారిని సమాజం ఛీ కొట్టేలా చేయాలి. ప్రజల నుండి దూరం చేయాలి. పోలీసులు వచ్చేలోపే తిరుగుబాటు చేసి నీచులను కొట్టాలి. ప్రభుత్వం చేసే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలి' అని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.



# గత ప్రభుత్వ వేధింపులతో..
# పరిశ్రమల పరార్

- ఐదేళ్లలో తేలేని పరిశ్రమలను ఒక్క కేబినెట్ మీటింగ్‌లోనే క్లియర్ చేశాం
- ఎలక్ట్రానిక్స్ రంగంలో 5 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా నూతన పాలసీ
- ఎలక్ట్రానిక్స్, డేటా పాలసీలపై అసెంబ్లీలో మంత్రి లోకేష్ ప్రకటన



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక సరైన విధానమంటూ లేకుండా వ్యవహరించడం, పరిశ్రమలపై దృష్టి పెట్టకపోవటం, స్కిల్ డెవలప్‌మెంట్‌ను పట్టించుకోకపోవటం, తదితర చర్యల కారణంగా రాష్ట్రం నుంచి అనేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విమర్శించారు. శాసనసభలో గురువారం సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానం ఇస్తూ, వైసీపీ ప్రభుత్వం వచ్చే వరకు.. దేశంలో తయారయ్యే సెల్ ఫోన్లలో 25శాతం వరకు రాష్ట్రంలోనే తయారయ్యే పరిస్థితి ఉంటే, గత ఐదేళ్లలో అది 5శాతానికి పడిపోయింది. గత టీడీపీ ప్రభుత్వంలో మేం తెచ్చిన 53 ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో 27ఇతర రాష్ట్రాలకు పారిపోయాయి. రూ.1200కోట్ల పెట్టుబడి పెడతాం, 7 ఎకరాల భూమి ఇవ్వండి అని టాటా గ్రూప్ సంస్థ ఓల్టాస్ అడిగినా ఇవ్వకపోవడంతో పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది. 2330మందికి ఉపాధి కల్పించే జీఎం ఎలక్ట్రికల్స్‌ను తెలంగాణాకు పంపించేశారు. రాష్ట్రానికి పన్నుల రూపంలో అత్యధికంగా ఆదాయం సమకూర్చే అమర్ రాజాను పొల్యూషన్, లేబర్ డిపార్ట్‌మెంట్స్‌తో ఏ విధంగా వేధించారో అందరం చూశాం. ఆనాటి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ కోసం టీసీఎల్ సంస్థకు చెందిన ఉద్యోగిని నిర్బంధించారు. లోకేష్ కు ఎంతవాటా ఇచ్చారంటూ చైనా కంపెనీ ప్రతినిధులను అవమానించారు. అడుగడుగునా ఇబ్బంది పెట్టారు. గత పాలకుల వేధింపులు తాళలేక ఫ్యాక్స్‌కాన్, యాపిల్ వంటి పరిశ్రమలు కర్నాటక, తెలంగాణా, గుజరాత్‌కు వెళ్లిపోయాయి. గత ప్రభుత్వంలో ఏనాడైనా ముఖ్యమంత్రి గానీ, మంత్రిగానీ ఒక్క పరిశ్రమ ప్రతినిధులతో చర్చలు జరిపారా? పరిశ్రమల మంత్రి కోడిగుడ్డు కథలతో కాలక్షేపం చేశారు. వారి చర్యల కారణంగా ఈ రోజు ఏపీ క్రెడిబిలిటీ తగ్గిపోయింది. యువగళం పాదయాత్ర సమ యంలో యువతీయువకులు రాష్ట్రానికి పరిశ్రమలు ఎలాతెస్తారని అడిగారు, మా వద్ద చంద్రబాబు బ్రాండ్ ఉందని చెప్పాను. చెప్పిన విధంగానే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంవచ్చాక పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. గత ఐదేళ్లలో కలిపి తేలేని పరిశ్రమలు ఒక్క క్యాబినెట్ మీటింగ్ లోనే క్లియర్ చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తెచ్చేదిశగా ప్రయత్నాలు ప్రారంభించామని మంత్రి లోకేష్ వివరించారు.

## ఒక్క సిటింగ్‌లో ఆనాడు టీసీఎల్ తెచ్చాం

2014లో ఏపీ విభజన జరిగింది. ఇది మనం కోరుకున్నది కాదు, అందరం కలసికట్టుగా 62ఏళ్లు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాక అసంబద్ధంగా విభజన చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఒకే రాష్ట్రం, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావించారు. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురంను ఆటోమొబైల్ క్యాపిటల్ గా, ఉమ్మడి కర్నూలు జిల్లాను రెన్యువబుల్ ఎనర్జీ క్యాపిటల్‌గా, చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ క్యాపిటల్‌గా, నెల్లూరు జిల్లా డైవర్సిఫైడ్ ఇండస్ట్రీ క్యాపిటల్ గా, ప్రకాశం పేపర్ మ్యానుఫ్యాక్చరింగ్, బయో ఫ్యూయల్ హబ్‌గా, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రాజధాని ప్రాంతం, ఉభయగోదావరి జిల్లాలను పెట్రో కెమికల్స్, ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, మెడికల్ డివైస్, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించి ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా 2014-19 మధ్య అత్యుత్తమ ఐటీ పాలసీ తెచ్చాం. తిరుపతి, కడప కేంద్రంగా పెద్దఎత్తున ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు రప్పించాం. ఐదేళ్లలో రూ. 15వేల కోట్ల పెట్టుబడులు, 93వేల మందికి ఉపాధి కల్పించేలా 53 కంపెనీలతో ఆనాడు ఒప్పందాలు చేసుకున్నాం. చంద్రబాబు కృషి ఫలితంగా దేశంలో 25శాతం సెల్ ఫోన్లు ఏపీలోనే తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్, టీసీఎల్, డిక్సన్, సన్నీ ఆప్టికల్స్ వంటి ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. పరిశ్రమలకు అనేక ప్రోత్సాహకాలు ఇచ్చాం. అప్పట్లో నేను చైనా వెళ్లి టీసీఎల్ ప్రతినిధులతో ఒక్క డిన్నర్ మీట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. 20వేల మందికి ఉపాధి కల్పించే 300 మిలియన్ డాలర్ల పెట్టుబడిని రాబట్టాం. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ఆనాడు మిషన్ మోడ్‌లో పనిచేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు భారీగా రాయితీలు

ప్రధాని మోదీ నాయకత్వంలో 2014-19 నడుమ తెచ్చిన మేకిన్ ఇన్ ఇండియా పాలసీలో భాగంగా ఈనాడు దేశంలో ఐ ఫోన్ తయారవుతోంది. అయితే అది ఏపీకి కాకుండా తమిళనాడు వెళ్లిపోయింది. గతంలో టీడీపీ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలవల్ల ఈనాడు దేశంలో తయారయ్యే టీవీల్లో 40శాతం, ఏసీల్లో 50శాతం రాష్ట్రంలోనే తయారవుతున్నాయి. రాబోయే రోజుల్లో మొబైల్ ఫోన్లతో పాటు పర్సనల్ కంప్యూటర్స్, ఐప్యాడ్ అసెంబ్లింగ్ కాకుండా.. టోటల్ కంపోనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై దృష్టిసారించాం. ఇందుకోసం ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ పాలసీ తెస్తున్నాం. ఇందులో భాగంగా స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలకు 30శాతం క్యాపిటల్ సబ్సిడీ అందిస్తున్నాం. యూనిట్‌కు 3 రూపాయల పవర్ సబ్సిడీ, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించాం. కేంద్రం ఇచ్చే వాటితో కలిపి కలిసి 60 శాతం వరకు రాయితీలు వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ప్రోత్సాహకాలు చెల్లించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాం. ఎలక్ట్రానిక్స్ రంగంలో పెద్దఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం. వివిధ కంపెనీల అవసరాలకు తగ్గట్లుగా రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో కరిక్యులమ్ రూపొందిస్తాం. కంపెనీలతో భాగస్వామ్యమై వారి అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం. కంపెనీలకు అవసరమయ్యే క్వాలిటీ స్కిల్డ్ మ్యాన్‌పవర్ అందించేందుకు కృషిచేస్తున్నాం. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో కూడా అనేక ఒప్పందాలు జరుగుతున్నాయి. అనంతపురం, కర్నూలులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేస్తాం. గతంలో ఎవరూ హామీ ఇవ్వని విధంగా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించాం. అందులో భాగంగా డీఎస్సీ ప్రకటించాం. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కీలకమైన ఒప్పందాలు చేసుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో ముందుకెళుతున్నాం. ఐటి మాదిరిగానే ఎలక్ట్రానిక్స్ రంగాన్ని అభివృద్ధిచేసి 5లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించాం. కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని నోడ్ ల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, కర్నూలులో డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్, విశాఖలో మెడికల్ డివైస్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు కృషిచేస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## భారీ పెట్టుబడులే లక్ష్యంగా డేటాసెంటర్ పాలసీ

డేటా ఈజ్ ద ఫ్యూచర్. ఏఐ అనేది నేడు అనివార్యమైంది. డేటా సెంటర్లకు గ్రీన్ ఎనర్జీ కూడా అవసరం ఉంది. 20లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా భాగంగా అయా సంస్థలను రప్పిస్తున్నాం. డేటా సెంటర్లకు కావాల్సిన ఎకో సిస్టమ్ కల్పించి అంతరాయాలు లేని విధంగా గ్రీన్ ఎనర్జీ అందిస్తామని హామీ ఇచ్చాం. దేశంలో ఎవరూ ఆలోచించని సమయంలో 2019లో డేటా సెంటర్ పాలసీ తెచ్చాం, ఒప్పందాలు కుదుర్చుకున్నాం, భూమిపూజ కూడా చేశాం. తర్వాత ప్రభుత్వాలు మారాయి, ఐటీ టవర్స్ ప్రాంతంలో రాజధాని పేరుతో కోడికత్తి టవర్స్ తేవాలని చూశారు. వచ్చే 3నెలల్లో విశాఖ ఐటీ టవర్స్‌కు భూమిపూజ చేసి డేటా సెంటర్లు తెస్తాం. డేటా రంగంలో దేశంలోకి రానున్న 300 బిలియన్ డాలర్లలో వంద బిలియన్ డాలర్లను ఏపీకి తెచ్చేందుకు కృషిచేస్తున్నాం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కేబుల్ ల్యాండింగ్స్ వంటివాటిని ఏర్పాటు చేస్తాం. రాబోయే ఐదేళ్లలో 1 గిగావాట్ డేటా సెంటర్ ఇన్వెస్ట్‌మెంట్ రాష్ట్రానికి తెచ్చేందుకు పలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాం. 10 శాతం క్యాపిటల్ సబ్సిడీ, 100 శాతం ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్, స్టాంప్ డ్యూటీ రాయితీ ఇవ్వాలని నిర్ణయించాం. డేటా రంగంలో 50 మెగావాట్లు లేదా రూ.5 వేల కోట్లకు పైబడి పెట్టుబడి పెట్టేవారికి కస్టమైజ్డ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని పాలసీలో పెట్టాం. డేటా సెంటర్లకు అవసరమైన టాలెంట్ మ్యాన్‌పవర్ కోసం ఏఐ, మిషన్ లెర్నింగ్‌పై స్టాండ్ బాక్స్ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డేటా సెంటర్ల ఏర్పాటుకు ఫోకస్ జోన్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడం వల్లే చైనాలో కాస్ట్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ తగ్గింది. డేటా సెంటర్లను రప్పించడానికి వంద కిలోమీటర్ల పరిధిలో ఎకో సిస్టమ్ ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇందుకోసం పక్క రాష్ట్రాలతో పోలిస్తే అత్యుత్తమ సబ్సిడీలు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో ముందుకెళ్తున్నాం. అందువల్లే టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఆర్సెలర్ మిట్టల్ వంటివి పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలోకి వచ్చాయి. దేశంలోనే భారీ పెట్టుబడి మన రాష్ట్రంలో స్టీల్ సెక్టార్‌లో రావడం మనందరికీ గర్వకారణం. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రాబట్టి నెం.1గా నిలపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో ముందుకెళ్తున్నాం. దీనివల్ల పెద్దఎత్తున పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయి. ఐటీ పాలసీని కూడా త్వరలో ప్రకటిస్తాం, కలసికట్టుగా కొత్త పాలసీలను ప్రమోట్ చేయాల్సిన బాధ్యత శాసనసభ్యులు అందరిపైనా ఉంది, ఇందుకు అందరూ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. అన్నిరంగాల్లో ఏపీ ముందుండాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఏసీ, టీవీ, సెల్‌ఫోన్, సెమీ కండక్టర్ల తయారీ, డేటా సెంటర్స్, టూరిజం, రెన్యువబుల్, ఎంఎస్ఎంఇ రంగాల్లో నెంబర్ 1గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం. ఆయన ఆశయానికి అనుగుణంగా రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చి రాబోయే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల సాధనకు అందరం కలసికట్టుగా పనిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

# యువగళం హామీ మేరకు..
# మిషన్ రాయలసీమ సాకారం

- ఏడాదిలోగా హైకోర్టు బెంచి ఏర్పాటుకు ప్రజాప్రభుత్వం కృషి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా యువగళం పాదయాత్రలో తాను మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ప్రకటించానని, అందులో ప్రధానమైన హైకోర్టు బెంచిని కర్నూలులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆనందంగా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచిఏర్పాటుపై న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శాసనసభలో గురువారం ప్రవేశపెట్టిన తీర్మానంపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...రాయలసీమ ప్రజలచిరకాల కోరిక అయిన హైకోర్టు బెంచిని ఏడాదిలోగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ అభివృద్ధి జరిగింది. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, యూనివర్సిటీలు, పెట్టుబడులు టీడీపీ హయాంలోనే వచ్చాయి. తెలుగు గంగ నుంచి ఇతర సాగునీటి ప్రాజెక్టుల కోసం నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు పెద్దఎత్తున నిధులు కేటాయించి పూర్తి చేశారు. 2014-19నడుమ చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చారు. అనంతపురానికి కియా మోటార్స్, అనుబంధ సంస్థలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి కల్పించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చిత్తూరు, కడప కేంద్రంగా అనేక ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు తెచ్చాం. రాయలసీమలో ఐఐటీ, ఐషర్, ట్రిపుల్ ఐటీ వంటి ప్రఖాత విద్యాసంస్థలు తెచ్చాం. చంద్రబాబు రాయలసీమలో హార్టికల్చర్‌ను ఎంతగానో అభివృద్ధి చేశారు. మామిడి, అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలను ప్రోత్సహించారు. రాయలసీమలో సాగునీటి వనరులకు హార్టికల్చర్ జోడిస్తే పెద్దఎత్తున తలసరి ఆదాయం పెరుగుతుంది. ఇందుకోసం మిషన్ రాయలసీమలో పలు హామీలు ఇచ్చాం, వాటిని సాకారం చేసేందుకు ప్రజాప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు.

## గత ప్రభుత్వంలో ఐటీ కంపెనీల్లోనూ..

# వాటాలు అడిగారు!



- ఐదేళ్లలో 5లక్షల ఐటీ ఉద్యోగాలు లక్ష్యం
- కేంద్ర డేటా పాలసీ ఖరారైతే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు
- 3నెలల్లో విశాఖపట్నంలో టీసీఎస్ కార్యకలాపాలు
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో కొందరు ఐటీ కంపెనీల్లో కూడా వాటాలు అడగడంతో వారు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అసెంబ్లీలో గురువారం విశాఖలో ఐటీ పరిశ్రమ అభివృద్ధిపై సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, గంటా శ్రీనివాస రావు, విష్ణుకుమార్‌రాజు, ఈశ్వరరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. రాష్ట్ర విభజన తర్వాత ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్లారని తెలిపారు. అందులో భాగంగా విశాఖలో ఐటీ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో 20శాతం మంది తెలుగువారు ఉండటం హర్షణీయం. 2014-19 నడుమ రాష్ట్రానికి దాదాపు 150 కంపెనీలు రావడంతో 50వేల మందికి ఉపాధి లభించింది. డేటా సెంటర్‌ను రప్పించేందుకు అప్పట్లో అదానీతో ఒప్పందం చేసుకున్నాం. విశాఖలో ఐటీ రంగ ప్రముఖులతో కాంక్లేవ్ పెట్టాం. ఐటీ రంగంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో గత ప్రభుత్వం చర్యలతో బ్రేక్ పడింది. గత ప్రభుత్వంలో ఒక మంత్రి కోడిగుడ్డు కథలతో రాష్ట్రాన్ని నవ్వులపాలుజేశారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా ఐటీ కంపెనీల్లో వాటాలడిగారు. నాటి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో నిక్సీ, ఎస్‌టిబిఐ వెళ్లిపోయాయి. ఫలితంగా ఏపీ యువత నష్టపోయింది. గత ఐదునెలల్లో ఐటీ కంపెనీలు, ఐటా ప్రతినిధులతో మాట్లాడాను. మా కృషి ఫలితంగా త్వరలో విశాఖకు టీసీఎస్ రాబోతోంది. మూడునెలల్లో విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. దీంతోపాటు విశాఖలో క్యాంపస్ ఏర్పాటుకు కూడా వారు ఒప్పుకున్నారు.ఇన్ఫోసిస్ సంస్థను కూడా క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరాం. ఇందుకు అవసరమైన భూముల కోసం వెదుకుతున్నాం. ఆరునెలల్లో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తాం. ఐటీ పరిశ్రమలు రావడానికి అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఐటీ రంగంలో రాబోయే 5 ఏళ్లలో 5లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### డేటా రంగంలో పెట్టుబడులపై దృష్టి

ఇటీవల నేను యుఎస్ పర్యటనకు వెళ్లి పలువురు డేటా సెంటర్ల అధినేతలతో మాట్లాడాను. 2019-24 నడుమ డేటా సెంటర్లపై ఎటువంటి ఫోకస్ పెట్టలేదు. దాంతో ఆయా సంస్థలు ముంబయి, తమిళనాడు, తెలంగాణాకు వెళ్లిపోయాయి. సరైన పాలసీతో ముందుకు వెళ్లుంటే విశాఖ డేటా సెంటర్లకు క్యాపిటల్ అయ్యేది. ఈ రంగంలో ప్రతి ఏటా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి, అందులో వంద బిలియన్ డాలర్లు ఏపీకి తేవాలన్నది నా లక్ష్యం. డేటా సెంటర్ కంపెనీలతో మాట్లాడినపుడు వారు పలు సమస్యలను నా దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా డేటా సెక్యూరిటీ,టాక్సేషన్, డేటా ఎంబసీలపై కేంద్రస్థాయిలో పాలసీ రూపొందించాల్సి ఉంది, దీనిపై కూడా చర్చలు జరుపుతున్నాం. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు శరవేగంతో ముందుకు రాగుతున్నాయి. సోషల్ ఎకో సిస్టమ్ ఏర్పాటులో భాగంగా భారత్ లోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ త్వరలో విశాఖకు రాబోతోంది. దీంతోపాటు వేలాదిగా హోటళ్లు కూడా రావాల్సి ఉంది. ఇటీవలే టూరిజంను ఇండస్ట్రీగా గుర్తించే పాలసీ తెచ్చాం. నేను రెండోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఐటీలో ఉన్న టాప్ 100 కంపెనీలతో ప్రాథమిక చర్చలు జరిపా, ఖచ్చితంగా విజయం సాధిస్తాం. ఆయా సంస్థలను విశాఖకు రప్పిస్తాం. ఫార్చ్యూన్ 500 కంపెనీలు గ్లోబల్ డెలివరీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు కొత్త పాలసీ తేవాల్సి ఉంది. దీనిపై కసరత్తు ప్రారంభించాం, వచ్చేనెలలో పాలసీ తెస్తాం. విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి తేవాల్సి ఉంది. ఇందుకోసం రియల్ ఎస్టేట్ డెవలపర్స్ తో కూడా చర్చిస్తున్నాం. డేటా సెంటర్ పాలసీ - అవుట్ రీచ్ - సోషల్ ఎకో సిస్టమ్ కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నాం. ఐటీ కంపెనీలకు సంబంధించి ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయి, ఇందుకోసం ఇటీవల బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు. సాధ్యమైనంత త్వరలో బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకు

వివిధ సంస్థలు తమ యూనిట్లు ఏర్పాటు చేసే క్రమంలో ఒక నెల జాప్యం జరిగినా తమ అంచనాలు తారుమారు అవుతాయని టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు. అటువంటి సమస్యలు తలెత్తకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఫోకస్ పెట్టాం.పరిశ్రమలకు సంబంధించిన అనుమతులకు సంబంధించి ప్రతివారం ఫాలో అప్ చేస్తున్నాం. రిలయన్స్ బయో ఇంధన సంస్థ 700 యూనిట్లు రాష్ట్రంలో ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబర్చే ఐటీ సంస్థలతో పరిచయం ఉన్న ఎమ్మెల్యేలు, ఉన్నతస్థాయిలో ఉన్న తెలుగువారు నాకు సమాచారం ఇస్తే వారితో చర్చలు జరపడానికి ఎక్కడికి వెళ్లడానికైనా నేను సిద్ధంగా ఉన్నా. అందరం కలసికట్టుగా పనిచేసి రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని సాధిద్దాం. ఒకసారి భారీఎత్తున ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తే ఏ ప్రభుత్వం వచ్చినా తర్వాత ఏమీ చేయలేదు. టైర్-2, టైర్ -3 సిటీలకు కో వర్కింగ్ స్పేస్ ఇచ్చి ఐటీ కంపెనీలను రప్పించే విషయంపై కూడా ముఖ్యమంత్రితో చర్చిస్తున్నాం. నేను మంత్రి అయ్యాక అదానీ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపాను. నేషనల్ లెవల్ డేటా పాలసీ వస్తే రాష్ట్రానికి పెద్దఎత్తున డేటా పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. ఇందుకోసం ఐటీ హిల్స్ పై భూముల కేటాయింపునకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. రాబోయే 3 నెలల్లో కనీసం రెండు డేటా కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశముంది. డేటా సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యంగా సింగపూర్ నుంచి సీ ల్యాండింగ్ కేబుల్ రావాల్సి ఉంది. దీనితోపాటు నిక్సీని కూడా విశాఖకు రప్పించడానికి కృషిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

---

విద్యార్థులపై ప్రయోగాలు వద్దు..

## ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

**- వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులను కోరిన విద్యాశాఖా మంత్రి నారా లోకేష్**



అమరావతి (చైతన్యరథం): విద్యార్థులపై ప్రయోగాలు చేయకుండా, ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో గురువారం మంత్రి తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులను కేంద్రంగా చేసుకుని విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించి సత్ఫలితాలు సాధించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, తదనుగుణంగా పాఠ్యప్రణాళిక, బోధన ఉండేలా సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్) ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ప్రత్యేక డాష్‌బోర్డు రూపొందించి ప్రతి విద్యార్థి సామర్థ్యాలు-నైపుణ్యాలు,విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలు వంటివన్నీ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఫలితాలను సాధించటం ద్వారా ప్రవేశాలను పెంచడం లక్ష్యం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా చేసేందుకు, ఒక యాప్‌ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విద్యా విధానాలను రాష్ట్రంతో పంచుకోవాలని కోరుతూనే, ఏపీలో సత్ఫలితాలు ఇస్తున్న ఉత్తమవిధానాలు ప్రపంచ బ్యాంకు ముందు ఉంచుతామని మంత్రి ప్రతిపాదించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరెక్టర్ విజయ రామరాజు, సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

---

## త్వరలో నూతన టెక్స్‌టైల్ పాలసీ

- రాష్ట్రంలో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తాం
- మంగళగిరి తరహాలో వీవర్‌శాలలకు చర్యలు
- చీరాలలో టెక్స్‌టైల్స్ పార్కుతో పాటు హ్యాండ్లూమ్ పార్క్
- నేత కార్మికులకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు
- చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాం
- అసెంబ్లీలో బీసీ సంక్షేమ, చేనేత, జౌళి మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): త్వరలోనే నూతన టెక్స్‌టైల్ పాలసీ తీసుకురానున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కుపై టీడీపీ ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 2015 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఆసరాగా ఉండేలా ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు..ఇందుకు 90 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.. తరువాత జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల మాదిరిగా చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్కులో 14ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయిం చిందన్నారు. ఈ నిర్ణయంపై తాము కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి టెక్స్‌టైల్ పార్కు భూములను కాపాడామన్నారు. 2014-19లో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎమ్మిగనూరులో కచ్చితంగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, ఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

### చీరాలలో హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ పార్కులు

ఎమ్మిగనూరుతో పాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్‌తో పాటు టెక్స్‌టైల్ పార్కు కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే టెక్స్‌టైల్ పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. చేనేతలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న లక్ష్యంతో దూరదృష్టితో 2014-19లో రాష్ట్రవ్యాప్తంగా టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. తరవాత వచ్చిన జగన్ వాటిని అభివృద్ధి చేయకపోగా వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వభూములు కబ్జాచేయడం, దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.

### 90 శాతం సబ్సిడీతో నేతన్నలకు పనిముట్లు

మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ వీవర్‌శాల ఏర్పాటుచేసి చేనేతలకు అండగా నిలిచారని తెలిపారు. అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా వీవర్ శాలలు ఏర్పాటు చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి వీవర్ శాలల ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చినట్లు వివరించారు. ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థల సాయంతో రాష్ట్రంలో పలుచోట్ల వీవర్ శాలలు, క్లస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నేతన్నల సంక్షేమానికి కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకురాబోతున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయనున్నట్లు వివరించారు. ధర్మవరంలో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు రూ.30కోట్ల నిధులను కేంద్రం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరుకు కృషి చేశారన్నారు. చేనేత రంగానికి, నేతన్నకు కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తీసుకురానుందని వెల్లడించారు.

# చెత్త పన్ను, కాంట్రాక్టుల్లో అవినీతిపై విచారణ చేయిస్తాం

- గత ప్రభుత్వంలో వైసీపీ అనేక అక్రమాలకు పాల్పడింది
- పన్ను కట్టని వారిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు
- నెలకు రూ.30 నుంచి రూ.10 వేల వరకూ దండుకున్నారు
- చెత్త పన్నుతో ప్రజలపై భారం మోపిన చెత్త వైసీపీ ప్రభుత్వం
- అసెంబ్లీలో పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ
- చెత్త పన్ను రద్దుకు ప్రతిపాదన... బిల్లుకు సభ ఆమోదం

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో చెత్త పన్ను వసూలు, కాంట్రాక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. 2014-19 టీడీపీ హయాంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని తెలిపారు. ప్రజలు వద్దని గొడవ చేసినా బలవంతంగా చెత్త పన్నుతో ప్రజలను నాటి వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. చెత్తపై యూజర్ చార్జీలు రద్దు చేస్తూ మున్సిపల్ లాస్ చట్టంలో చేసిన సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది..ఈ బిల్లును ఆమోదించాలని గురువారం అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రతిపాదించారు..బిల్లుపై కాసేపు చర్చ జరిగిన తర్వాత సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40మున్సిపాలిటీల్లో సర్వీసు ప్రొవైడర్ల ద్వారా చెత్త సేకరించేందుకు వీలుగా 2020లో మున్సిపల్ లాస్ యాక్ట్‌లో వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసిందని తెలిపారు.దీని ప్రకారం గృహాలకు నెలకు రూ.30 నుంచి రూ.120 వరకూ, అలాగే వాణిజ్య సముదాయాలకు నెలకు రూ.100 నుంచి రూ.10,000 వరకూ 2021 నవంబర్ నుంచి ప్రజల నుంచి బలవంతంగా పన్ను వసూలు చేశారని వివరించారు. విశాఖపట్నం ప్రాంతంలో సాయి పావని, రాజమండ్రి ప్రాంతంలో స్వయంభూ, అనంతపురం ప్రాంతంలో రెడ్డి ఎంటర్‌ప్రైజెస్ ద్వారా చెత్త సేకరణ ప్రారంభించారని గుర్తుచేశారు.

### చెత్త సేకరణ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం అప్పులు

ఇలా వాహనాల ద్వారా చెత్త సేకరణకు నెలకు ఒక్కో వాహనానికి రూ.51,641 నుంచి రూ.62,964 చెల్లించేవారు..నెలకు రూ.13.9 కోట్లు చెల్లించేవారు.. 2021 నవంబర్ నుంచి 2024 జూలై వరకూ రూ.325 కోట్లు బిల్లు అయితే రూ.249 కోట్లు చెల్లించారు.. అయితే ప్రజలు మాత్రం చెత్త పన్ను వద్దని గొడవ చేసినా పట్టించుకోలేదని తెలిపారు. కొన్ని ఇళ్లకు ఆస్తి పన్ను రూ.50 ఉంటే వాటికి రూ.356 చెత్త పన్ను వేశారు ..2014-2019 మధ్య టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని మంత్రి నారాయణ సభలో తెలిపారు.చెత్త పన్ను రూ.188కోట్లు వసూలు చేసినట్లు గత ప్రభుత్వం చూపించింది. మొత్తం రూ.325 కోట్లకు గాను మిగిలిన డబ్బులు చెల్లించేందుకు స్వచ్ఛ భారత్ నుంచి రూ.90.19కోట్లు, హౌసింగ్ బోర్డు నుంచి రూ.32.55 కోట్లు, డీటీసీపీ నుంచి రూ.9.6 కోట్లు, రాజీవ్ స్వగృహ నుంచి రూ.4.56 కోట్లు అప్పు తీసుకున్నారు.. అయితే కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతోనే ఇతర విభాగాల నుంచి కూడా అప్పులు తీసుకున్నారు.. చెత్త పన్ను సేకరణ,అప్పులపై విచారణ చేయిస్తాం.. గత ప్రభుత్వంలో 85లక్షల టన్నుల చెత్త పేరు కుపోయింది...కొన్నిచోట్ల ఓ కాంట్రాక్ట్ సంస్థ చెత్త తీసుకెళ్లి మైనింగ్ చేసిన గోతుల్లో వేసింది..2014-19 మధ్య ఉమ్మడి 10 జిల్లాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పాలని నిర్ణయించాం..విశాఖపట్నం, గుంటూరులో ఈ ప్లాంట్లు చక్కగా నడుస్తున్నాయి.. మిగతా 8 ప్లాంట్లు ఏర్పాటు చేయకుండా వాటిని రద్దు చేశారు.. ప్లాంట్లు గనుక ఏర్పాటుచేసినట్లయితే ఇంత భారీస్థాయిలో చెత్త పేరుకుపోయేది కాదని తెలిపారు.



### బలవంతంగా చెత్త పన్ను వసూలు చేశారు

ఒక పక్క ప్రజలు గగ్గోలు పెడుతున్నా వినకుండా బలవంతంగా పన్నులు వసూలు చేశారు.. కొన్ని చోట్లయితే ట్రాక్టర్లతో చెత్తను తీసుకొచ్చి షాపుల ముందు అధికారులే వేసిన పరిస్థితి కూడా ఉంది..కొందరు మంత్రులు కూడా చెత్త పన్ను కట్టలేరా అంటూ అంటూ హేళనగా కూడా మాట్లాడారు. కొన్నిచోట్ల అయితే పన్ను కట్టలేదని తాగునీటి సరఫరా కూడా నిలిపివేశారు.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే అధికారంలోకి వస్తే చెత్త పన్ను రద్దు చేస్తామని మా నాయకుడు హామీ ఇచ్చారు..ఇచ్చిన హామీ నెరవేరుస్తూ చెత్త పన్నును ఇప్పటికే రద్దు చేశాం..అయితే వైసీపీ చెత్త పన్నుపై చట్టంలో చేసిన మార్పులను తొల గించాల్సిన అవసరం ఉన్నందున 1955 మున్సిపల్ కార్పొరేషన్స్ యాక్ట్‌లోని సెక్షన్ 491-ఎ, ఏపీ మున్సిపాలిటీల చట్టం 1965లోని 170-బీలను తొలగిస్తూ సవరణ బిల్లు ను ప్రవేశపెట్టాం..ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా కోరుతున్నామని మంత్రి సభలో ప్రతిపాదించగా స్వల్ప చర్చ తర్వాత బిల్లు ఆమోదం పొందింది.

# మత్స్యకారులకు అన్ని విధాలా చేయూత

- మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- అధికారంలోకి రాగానే 217 జీవోను రద్దు చేశాం
- గత ప్రభుత్వ బకాయిలు మూడున్నర కోట్లు, డీజిల్ సబ్సిడీ రూ.34 కోట్లు విడుదల చేశాం
- మత్స్యకారులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం
- ప్రపంచ మత్స్య దినోత్సంలో మంత్రి అచ్చెన్నాయుడు





అమరావతి(చైతన్యరథం): మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాల కోసం మత్స్యరంగంలో సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రత కోసం మత్స్య రంగంలో ఎదురవుతున్న క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు ప్రతి ఏటా నవంబర్ 21వ ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుదీర్ఘతీర ప్రాంతంతో 2.26 లక్షల హెక్టార్ల ఆక్వాకల్చర్ వనరులను కలిగి ఉందన్నారు. దేశంలో 75శాతం కంటే ఎక్కువ రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, భారతదేశ ఆక్వా హబ్‌గా ఏపీ నిలుస్తోందన్నారు.

ఆక్వా రంగానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తే రాష్ట్రానికి అత్యధిక ఆదాయం వస్తుందన్నారు. దివంగత నేత ఎన్‌టీ రామారావు హయాం నుంచీ మత్స్యకారులకు టీడీపీ ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని, ఆ ఒరవడిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. మత్స్యకారులకు రాజకీయంగా ప్రముఖ స్థానం కల్పించడమే కాకుండా వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు మత్స్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదని, కేంద్రం నుంచి నిధులను కూడా పొందలేకపోయారన్నారు. అంతేకాకుండా 217 జీవో తెచ్చి మత్స్యకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టేశారన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి 30 కిలోమీటర్‌కు ఒక హార్బర్, ఒక జెట్టీ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్.. ఏదో ఒకటి ఏర్పాటు చేస్తే మత్స్యకారులకు మేలుకలుగుతుందన్నారు. 2014-19లో ఇచ్చిన మాట మేరకు వేట సమయంలో మృతి చెందిన వారికి రూ.5 లక్షలు ఇచ్చేవారమని, గత ప్రభుత్వ హయాంలో కొద్దిమందికి మాత్రమే చెల్లించి మిగతా వారికి మొండి చేయిచూపించారన్నారు. ఆ బకాయిలు మూడున్నర కోట్లు, డీజిల్ సబ్సిడీ రూ.34కోట్లు అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జోన్,నాన్-జోన్ అనే తేడా లేకుండా అందరికీ విద్యుత్ సబ్సిడీ అందిస్తామన్నారు. మత్స్యకారులకు ఇచ్చిన ప్రతిమాటను నిలబెట్టుకుంటామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే బోట్‌కు ట్రాన్స్‌పాండర్స్ బిగిస్తే చేపలు ఎక్కడ ఉన్నదీ, తుపానుల తీవ్రత, అకాల వర్షాల సమాచారం తెలుస్తుందన్నారు. ఇప్పటికే 4,500 బోట్లకు ట్రాన్స్‌పాండర్స్ ఏర్పాటు చేశామని.. రాష్ట్రంలో మొత్తం 30,000 బోట్లకు కూడా వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.

### ఇచ్చిన మాట ప్రకారం జీవో 217 రద్దు: మంత్రి కొల్లు

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో 1997 నుండి ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాన్ని అందించేలా రాష్ట్రంలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. మత్స్యకారులకు అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని, చాలా పథకాలు ప్రచారంలోకి రావటం లేదన్నారు. మత్స్యకారులకు రూ.750 కోట్లు బడ్జెట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు చెల్లించే భృతిని చంద్రబాబునాయుడే తీసుకొచ్చారన్నారు.జీవో 217మత్స్యకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టిందని... దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాల చేశామని.. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఆజీవోను రద్దు చేశామన్నారు.

కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మత్స్యకారులు ఎన్నోఇబ్బందులు పడ్డారని..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. 217 జీవోకు వ్యతిరేకంగా పోరాడిన సమయంలో చంద్రబాబు మాకు అండగా నిలబడ్డారని..అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆ జీవోను రద్దు చేశారన్నారు.

తొలుత మంత్రులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆక్వా ఉత్పత్తులపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మత్స్యకార రంగంలో విశిష్ట సేవలు అందించిన వారిని అవార్డులతో సత్కరించారు కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ఏపీ బిసీ చైర్మన్ మంతెన రామరాజు,అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏపీ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఆనం వెంకట రమణరెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి, మత్స్యశాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్, మత్స్యశాఖ కమిషనర్ టి.డోలా శంకర్,వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 16 నూతన స్టేడియాలకు ప్రతిపాదనలు

- అసెంబ్లీలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- క్రీడలకు పూర్వవైభవం తేవాలన్న స్పీకర్ అయ్యన్న

అమరావతి(చైతన్యరథం): ఎనిమిదో రోజు శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే లు పల్లె సింధూరరెడ్డి, మహమ్మద్ నజీర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 163 స్టేడియం ఉన్నాయని, 2019 -24 గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 స్టేడియాలు మంజూరు చేయగా 6 మాత్రమే పూర్తి చేశారని వివరించారు. మన ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే 16 నూతన స్టేడియాల కోసం ప్రతిపాదనలు వచ్చాయన్నారు. బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జాతీయస్థాయి ప్రమాణాలతో జిమ్నాస్టిక్స్ హాలు, నాలుగు అం తస్తుల భవనాన్ని నిర్మించామన్నారు. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నామని తెలిపా రు. ప్రస్తుతం రూ.68 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.35 లక్షలతో క్రికెట్ మైదానాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. సత్యసాయి జిల్లాలో మైదానం నిర్మాణానికి చర్యలు కొనసాగు తున్నాయని, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంచామని వివరించారు. బ్రహ్మానందరెడ్డి స్టేడియాన్ని అత్యాధునికంగా తీర్చుదిద్దుతామని వెల్లడించారు. సత్తెనపల్లి లో స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పూర్వవైభవం రావాలని స్పీకర్ అయ్య న్నపాత్రుడు ఆకాంక్షించారు.



# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం

- మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం
- మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట
- ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కింది
- సీమను అన్ని రంగాలలో అగ్రభాగాన నిలబెట్టడమే బాబు లక్ష్యం
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీ, మండలి ఏకగ్రీవ ఆమోదం

అమరావతి(చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని, రాయలసీమ ప్రాంత ముఖద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుకు శాసనసభ, శాసన మండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపుతుండడం చారిత్రాత్మకమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ పేర్కొన్నారు. గురువారం శాసనసభ సమావేశాలలో భాగంగా ప్రభు త్వం వివిధ తీర్మానాలను ప్రవేశపెట్టింది. ఇందులో అత్యంత కీలకమైన కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటును ప్రతిపాదిస్తూ మంత్రి ఫరూక్ శాసనసభ, శాసన మండలిలో తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మం త్రి ఫరూక్ మాట్లాడుతూ రాయలసీమను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల వ్యవధి లోనే హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదముద్ర వేసిన వెంటనే శాసనసభ, శాసనమండలిలో కూడా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదిం చడంపై రాయలసీమ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఏకగ్రీవ తీర్మానాన్ని గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి పంపి అతి త్వరలోనే బెంచ్ ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.



రాయలసీమలోని ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు కర్నూలులో ఏర్పాటు చేయనున్న హైకోర్టు శాశ్వత బెంచ్‌కు కేటాయించడం ద్వారా ఇప్పటివరకు న్యాయ సేవల్లో ఉన్న కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఏపీ రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 5 కోట్లు ఉండగా రాయలసీమలో 1.60 కోట్ల మంది ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విస్తీర్ణంలో 43 శాతం, జనాభాలో 32 శాతం మంది రాయలసీమ ఉందని తెలిపారు. దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటై కొనసా గుతున్నాయని పేర్కొన్నారు. ఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా న్యాయ పరిపాలన సౌలభ్యం కోసం హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అత్యంత కీలకమైన ప్రజాభీష్టాన్ని నెరవేర్చేందుకు నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

### కేంద్రానికి హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానం

ఎన్నికలకు ముందు రాయలసీమ ప్రజానీకానికి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటు చేయా లని నిర్ణయం తీసుకోడమే కాకుండా వేగంగా బెంచ్ ఏర్పాటుకు సన్నాహాలను ప్రారంభిం చి శాసనసభ, శాసనమండలిలో తీర్మానించి కేంద్రానికి పంపుతున్నట్లు చెప్పారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో పర్యటించినప్పుడు న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తెలు పగా అధికారంలోకి వచ్చిన వెంటనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ఆనాడు నారా లోకేష్ హామీ ఇచ్చారని ఫరూక్ గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం విజయవాడలో హైకోర్టు ఏర్పాటైన విషయం అందరికీ తెలిసిందేనని...అయితే రాయలసీమ జిల్లాల నుంచి నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం సరిగ్గా లేని పరిస్థితులు కారణంగా ఇప్పటివరకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు రాయలసీమ ప్రజల చెంతకు చేరను న్నాయని తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ వాసిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హోదాలో శాసనసభ, శాసనమండలి లో ప్రవేశపెట్టడం, అందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత లు తెలుపుతున్నట్లు చెప్పారు.

### మూడు రాజధానుల పేరుతో జగన్ మభ్యపెట్టారు

2014-2019 టీడీపీ ప్రభుత్వం హయాంలో కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు, కర్నూలును న్యాయ రాజధాని అంటూ ప్రగల్భాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మభ్య పెట్టారని ధ్వజమెత్తారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు. ఏపీలో అన్ని రాజ్యాం గ వ్యవస్థలను భ్రష్టు పట్టించి అరాచక పాలన సాగించిన ఘనత గత ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వేదికను కూల్చడం నుంచి రివర్స్ టెం డరింగ్ పేరుతో పనులను నిలిపివేయడం, ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేసే రాజకీయాలకు గత ప్రభుత్వం పాల్పడిందని ధ్వజమెత్తారు. దాని ఫలితంగానే 11 సీట్లను ఇచ్చి రాష్ట్ర ప్రజానీకం తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పిందన్నారు. ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో కేవలం 150 రోజులలోనే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు చర్యలు, పాలనాపరమైన విధానంలో సమగ్ర మార్పులు చూసిన రాష్ట్ర ప్రజలంతా తాము తీసుకున్న నిర్ణయానికి సార్థకత లభించిం దని సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని కర్నూలుకు పూర్వ వైభవం రానున్నదని, హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడాన్ని సీమ ప్రాంత ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. రాయలసీమ జిల్లాల న్యాయపరమైన కేసుల కోసం కర్నూలు లో ఏర్పాటు అవుతున్న హైకోర్టు శాశ్వత బెంచ్ కారణంగా కష్టాలు తొలగనున్నాయని, కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపించిందని వివరించారు.

# తల్లి, చెల్లిని హింసించి నంగనాచి కబుర్లా?

- బంధాల గురించి మాట్లాడితే మారీచుడు కథ గుర్తొస్తోంది
- సీఎం కుర్చీ కోసం తండ్రి శవం పక్కన రాజకీయాలు చేయలేదా?
- చంద్రబాబు కుటుంబం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు
- కక్షసాధింపులో భాగంగానే స్కిల్ కేసులో బాబును అరెస్టు చేశారు
- అందుకు కారకులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సూత్రధారులు జగన్, సజ్జల, కొల్లిపై విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్



మంగళగిరి(చైతన్యరథం): జగన్ మాటలు రక్త మాంసాల రుచి మరిగిన మారీచుడికి మాంసం గురించి తెలియదన్నట్లుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తెలిపారు. మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేంద్రకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడారు. చంద్రబాబు ఏ తప్పు చేయరు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనను అరెస్టు చేయడం అక్రమం, అన్యా యం. జగన్ కక్షసాధింపులో భాగమే చంద్రబాబు అరెస్టు చేశారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఫైనాన్స్ సెక్రటరీ పి.వి.రమేష్ సాక్ష్యం చెప్పా రని పోలీసులు తప్పుదోవ పట్టించారు. తప్పుదోవ పట్టిం చిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దుర్మార్గపు పోలీసు అధికారి కొల్లి రఘురామిరెడ్డి కల్పిం చిన దొంగ కేసే స్కిల్ డెవలప్ మెంట్ కేసు.. అయితే ఈ కేసులో ఏమీ సాధించలేకపోయారన్నారు. చంద్ర బాబు అరెస్టు కు తప్పుడు సమాచారం ఇచ్చిన పోలీసు అధికారులపై డీజీపీ కేసు నమోదుచేసి చర్యలు తీసు కోవాలని కోరారు. చంద్రబాబు అక్రమ అరెస్టులో సూత్ర ధారులు ఏ1 జగన్, ఏ2 సజ్జల, యాక్టివ్ పార్ట్ తీసు కున్న వ్యక్తి కొల్లి రఘురామిరెడ్డిని క్షుణ్ణంగా విచారించా లని డిమాండ్ చేశారు.

### నీ తండ్రి బెంగళూరు పంపింది వాస్తవం కాదా?

చంద్రబాబు రాజమండ్రి జైల్లో చెక్క కుర్చీలో కూర్చోవడాన్ని చూసిన మాకు గుండె తరుక్కు పోయింది.. కడుపు మండింది. అయినా దుర్మార్గుల పాలనలో ఏమీ చేయలేకపోయాం. చంద్రబాబు జైల్లో వేడి నీరు అడిగితే దాన్ని రాద్ధాంతం చేశారు. కూటమి ప్రభుత్వం మా కుటుంబంపై కక్ష కట్టిందని తల్లి, చెల్లి దూరమైనా జగన్ నంగనాచి కబుర్లు చెబుతున్నాడు. డిజిటల్ కార్పొరేషన్ శాఖలో జగన్‌కు దాసోహమైన అధికారులు ఇంకా కొనసాగుతున్నారు. వారి గురించి కూడా పట్టించుకోవాలి. చంద్రబాబు ఏ విధంగా తల్లి దండ్రులను ప్రేమించారో నారావారిపల్లె వాసులనడిగితే తెలుస్తుంది. పరువు తీస్తాడని వైఎస్ఆర్ కొడుకుని బెంగుళూరు పంపితే.. రోశయ్యతో విజయమ్మ మొర పెట్టు కుంది వాస్తవం కాదా? గొడ్డలితో హత్య చేయబడిన బాబాయ్ వివేకానందరెడ్డి కేసును.. ఎవరు చంపారో వెలికితీయండని ఏనాడైనా జగన్ పోలీసు అధికారులతో చెప్పారా? మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ చావుకు కారణమైన జగన్‌కు దళితుల ప్రేమ, అభిమానమంటే జనం నమ్మరు. ఈ జగన్ మాకు వద్దు అని 11 సీట్లిచ్చి మూలన కూర్చోబెట్టింది మా దళితులే. పరమత ఆచారాలు పాటించే జగన్ రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలిపోయాడని వ్యాఖ్యానించారు.

### తండ్రి శవం పక్కన సీఎం కుర్చీ కోసం పాకులాడలేదా?

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సాక్ష్యాలు, ఆధారాలు లేవంటే కావాలని కేసు పెట్టి అరెస్టు చేసినట్లే కదా? నేను చెప్పింది వేరు, పోలీసులు రాసుకున్నది వేరు అని ఫైనాన్స్ సెక్రటరీ పి.వి.రమేష్ సాక్ష్యం చెప్పడం జరిగింది. ఎవరయ్యా నీ కుటుంబం.. నువ్వు, నీ భార్య, ఇద్దరు పిల్లలేగా.. చెల్లి, తల్లి, బామ్మర్ది ఇప్పుడు ఎక్కడు న్నారు? నీ దగ్గర ఉన్నారా? చంద్రబాబు కుటుంబం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. చంద్రబాబు తన తల్లిదం డ్రులకు దగ్గరుండి పిండప్రదానం చేశారు. నీవు తండ్రి చనిపోతే పట్టించుకోకుండా సీఎం కుర్చీ కోసం పాకులాడుతూ సంతకాలు చేయించుకుని సోనియాకు పంపావు. ఇలాంటి నీకు బంధుత్వాల గురించి మాట్లాడే అర్హత నీకెక్కడిది. వర్రా రవీంద్రారెడ్డి పెట్టిన పోస్టులు అతి నీచాతినీచంగా ఉన్నాయి. అలాంటి పోస్టులపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వాటిని సమర్థిస్తూ నీ తల్లి, చెల్లిని కించపరచిన నీచ మనస్తత్వం నీది. అదే నీ అనుజ్ఞ లేకుండా వర్రా రవీంద్రారెడ్డి అటువంటి అసభ్య పోస్టులు పెడితే అతను బతికి బట్టకట్టగలడా? అని ప్రశ్నించారు.

### దళితులపై దాడి అంటూ దుర్మార్గపు మాటలు

టీడీపీ కార్యాలయంపై దాడితో పాటు అనేక అక్రమ కేసులు, దుర్మార్గాలకు పాల్పడి అరెస్టు అయిన నందిగం సురేష్‌పై జగన్ వల్లమాలిన ప్రేమ చూపిస్తున్నాడు. దళితులపై దాడి అంటూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు చంపారు. అసలు దళితుల గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది? అని ప్రశ్నించారు. మా దళితులే కదా మీకు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పింది. అన్యమతస్థులైన మీకు హైందవ మతం గురించి ఏం తెలుసు? రెంటికి చెడ్డ రేవడిలా మీరు ఉన్నారు.

చంద్రబాబు తల్లిదండ్రుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని హితవుపలికారు. బంధుత్వాలు, బంధాలంటేనే మీకు తెలియదు. అందుకే తల్లి, చెల్లి దూరమైంది. అలాంటి నీవు బం ధుత్వాల గురించి మాట్లాడితే రక్త మాంసాలు తినే మారీచుడు తనకు మాంసం గురించి తెలియదన్నట్లుగా ఉంటాయి జగన్ మాటలుంటాయని మండిపడ్డారు.

చైతన్యరథం

# టీడీపీ తరపున పోటీ చేసినందుకు కేసులు పెట్టించారు

- అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కళావతి వేధింపులకు గురిచేసింది
- ప్రజావినతుల కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఫిర్యాదు
- వైసీపీ ప్రభుత్వం ఎత్తిపోతలను ఆపిందని రైతుల గోడు
- తమ్ముడు చేయి విరగ్గొట్టి వేధిస్తున్నాడని అక్క ఆవేదన
- అర్జీలు స్వీకరించిన పట్టాభిరామ్, మల్లెల రాజశేఖర్‌గౌడ్





మంగళగిరి(చైతన్యరథం): తాను ఎస్సీ మాదిగను.. గత వైసీపీ ప్రభుత్వంలో భామిని పంచాయతీ సర్పంచ్‌గా తన భార్య పోటీ చేసి టీడీపీ తరపున గెలిచింది.. కక్ష పెంచుకు న్న అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కళావతి స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేయిస్తున్న తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించింది..కేసులను తొలగించేలా చూడాలని మన్యం జిల్లా భామిని మండలానికి చెందిన రాజేష్ వేడుకున్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్‌లకు వినతిపత్రం అందజేశాడు. అర్జీ స్వీకరించిన నేతలు తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.

- మన్యం జిల్లా భామిని మండలం బత్తిలి గ్రామానికి చెందిన ఎన్.గణేష్ సమస్య వివరిస్తూ గత టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామానికి రూ. 18 కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరు అయింది.. వైసీపీ ప్రభుత్వం దానిని అసలు పట్టించుకోకపోవడంతో నాలుగు గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారు.. దయచేసి గతంలో మంజూరైన ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేయాలని విజ్ఞప్తి చేశాడు.
- వారసత్వంగా సంక్రమించిన తమ భూమికి అన్ని డాక్యుమెంట్లు ఉన్నా విక్రయిం చటోగా భూమి నిషేధిత జాబితాలో ఉందని అధికారులు చెబుతున్నారు.. దయచేసి తన భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లికు చెందిన కోటిరెడ్డి వినతిపత్రం ఇచ్చాడు.
- తమ గ్రామంతో పాటు పరిసరాల్లో టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఇంటర్ చదు వుకోవాలంటే చాలా దూరం వెళ్లవలసి వస్తోంది..మండలంలోని కరకవలస గ్రామంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందిని తొలగించా లని శ్రీకాకుళం జిల్లా ఎల్ఎన్ పేట మండలానికి చెందిన జిల్లా పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షుడు ఒమ్మి ఆనందరావు విజ్ఞప్తి చేశాడు.
- తన పిల్లల చదువుకు ఇంటిని బ్యాంక్‌లో తనఖా పెట్టి డబ్బులు తీసుకోవాలంటే కన్విన్స్ డీడీ అడుగుతున్నారు... దాని కోసం హౌసింగ్ కార్పొరేషన్ వారికి అర్జీ పెట్టుకుని మూడు నెలలు గడిచినా పట్టించుకోలేదు.. తన పిల్లల చదువుకు వెంటనే డబ్బులు కట్టా ల్సి ఉంది..తనకు కన్విన్స్ డీడీ ఇప్పించి ఆదుకోవాలని శ్రీకాకుళంకు చెందిన కొత్తకోట రామకృష్ణారావు విన్నవించుకున్నాడు.
- తన భర్త చనిపోగా 20 ఏళ్ల క్రితం పుట్టింటికి వచ్చి తమ్ముడైన రమణారెడ్డి ఇంట్లో ఉంటుంటే.. మరో తమ్ముడు తనను అకారణంగా కొట్టి ఇబ్బందులు పెడుతున్నాడని అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం పుల్లంపేట మండలం దేవసముద్రం గ్రామానికి చెందిన చింత పిచ్చమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. తనను రమణారెడ్డి ఇంట్లో నుంచి వెళ్లగొట్టాడు.. తన చేయి విరగ్గొట్టాడు.. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయా లని ఫిర్యాదు చేసింది
- కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి-చిన్నాయిపాలెం గ్రామాల మధ్య విమానాశ్రయం ప్రతిపాదన వార్తలు వస్తున్నాయి.. గ్రామాల మధ్య పచ్చని పంట పొలాలు ఉన్నాయి..అక్కడ విమానాశ్రయం ఏర్పాటును రద్దు చేసి మరో చోట ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు.

# మనోహర్‌నాయుడూ రాజీనామా చేసి ప్రాయశ్చిత్తం చేసుకో...

- నువ్వు గుంటూరుకు మేయర్ కావడం నగర ప్రజల దౌర్భాగ్యం
- టీడీఆర్ బాండ్లలో రూ.500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు
- హైకోర్టు కూడా నగర ప్రథమపౌరుడి తీరుపై మందలించింది
- ఎక్కడికి వెళ్లినా వదిలేది లేదు.. జైలు ఊచలు లెక్కించక తప్పదు
- కొడాలి నాని ఎక్కడున్నావ్... చంద్రబాబు బూట్ పాలిష్ చేయలేదేం
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): గుంటూరు మేయర్ మనోహర్‌నాయుడుకు నైతిక విలువలుంటే వెంటనే రాజీనామా చేయాలని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు కోరారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో రాజకీయ చరిత్ర కలిగిన గుంటూరు నగరానికి వైసీపీకి చెందిన ఆయన మేయర్ కావడం గుంటూరు నగర ప్రజల దౌర్భాగ్యమని మండిపడ్డారు.

రాజకీయ చైతన్యం కలిగిన గుంటూరు పట్టణానికి గతంలో నడింపల్లి నరసింహారావు, కొల్లి శారద, చుక్కా ఏసురత్నం లాంటి నిజాయితీపరులు గుంటూరు నగర మేయర్లుగా, చైర్మన్లుగా పనిచేసి పదవికి వన్నెతెచ్చారని గుర్తుచేశారు. నేడు మనోహర్‌నాయుడు పూర్తిగా అవినీతి కూపంలో కూరుకు పోయాడు.. నగర ప్రథమ పౌరుడై ఉండి ఇలా వ్యవహరించవచ్చా? అని హైకోర్టు సైతం ఆయనను తీవ్రంగా మందలిం చింది. ఆయనకు ఏ మాత్రం నైతిక విలువలు లేవు.. ఒకవేళ ఉంటే ప్రాయశ్చిత్తంగా వెంటనే పదవికి రాజీనామా చేయాలన్నారు. ఆయన హయాంలో గుంటూరు నగరం అభివృద్ధి చెందకపోగా కుంటుపడింది.. కోట్లాది రూపాయల కుంభకోణం చోటు చేసు కుంది..టీడీఆర్ బాండ్ల విషయంలో రూ.500 కోట్ల కుంభకోణం జరిగింది. దాని నుంచి తప్పించుకోవడానికి ట్రాన్స్‌ఫర్ల పేరుతో దూరప్రాంతాలకు వెళ్లిపోయారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఎటు వెళ్లినా మేము మాత్రం వారిని వదిలేదిలేదు.. పట్టుకుని శిక్షిస్తామని స్పష్టం చేశారు.

## ముడుపులు ఇస్తే ఏమైనా చేస్తారు...

ఎక్కడ కొత్తగా కట్టడాలు కడుతున్నా వారి వద్ద నుంచి ముడుపులు తీసుకుంటు న్నారు..అన్‌ఆథరైజ్డ్ వాటికి కూడా అనుమతులు ఇస్తున్నారు..అవినీతి సొమ్మును కూడబె ట్టుకుంటున్నారు.. ముడుపులు ఇస్తామంటే ఎక్కడైనా సరే సంతకం పెట్టే పరిస్థితి నెలకొం ది. గుంటూరు నగర ప్రజలు కొళాయి కనెక్షన్లు కావాలన్నా..తాగునీటి కొళాయిలు మరమ్మతులు చేయాలన్నా డబ్బులు తీసుకునే పరిస్థితి ఉంది. అపార్టుమెంట్ కట్టుకునే వారి పనులను ఆపి వారి వద్ద కొత్త పైపులు వేసి నీచ స్థితికి దిగజారారని ధ్వజమెత్తారు. ఇకనైనా ఆయన కుంభకోణాలు, అవినీతి, అరాచకాలకు చరమగీతం పాడాలి..కళ్లు తెరచి త్వరగా రాజీనామా చేస్తే అంత మంచిదని హితవుపలికారు. గుంటూరు నగర ప్రజలు మేల్కొవాలి..వైసీపీకి చెందిన 15 మంది కార్పొరేటర్లే ఆయన అవినీతిని సహిం చలేక పార్టీ మారారు.. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఓడిపోయిన విడదల రజ ని, అంబటి రాంబాబులు పట్టాభిపురం పోలీసుస్టేషన్‌లో నారా లోకేష్‌పై ఫిర్యాదు చేశా రు..వారికి నీతి నిజాయితీలు లేవు, వ్యక్తిగత విలువులు లేవు.. ఇద్దరూ మంత్రులుగా ఏం వెలగ బెట్టారు? అని ప్రశ్నించారు. ప్రభుత్వం కావటి మనోహర్ నాయుడుపై విచారణ జరపబోతోంది.. జైలు ఊచలు లెక్కించక తప్పదని స్పష్టం చేశారు.

## ఆ నలుగురు జిల్లాను, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు

గ్లోబల్ సంఘానికి అధ్యక్షుడు జగన్, అంబటి రాంబాబు, విడదల రజనిల అవినీతి సామ్రాజ్యం బట్టబయలు కానుంది. జగన్ రెండుసార్లు మాత్రమే నోరు తెరుస్తాడు..ఒకటి అన్నం తినడానికి, రెండోది అబద్ధాలు చెప్పడానికి..జగన్, అంబటి రాంబాబు, విడదల రజని, కావటి మనోహర్‌లు జిల్లాను, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. భార తిని ఏదో అన్నారని లోకేష్‌పై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు.. నీకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. జగన్ తల్లి, చెల్లిపై భారతిరెడ్డి సహాయకుడు వర్రా రవీంద్రరెడ్డి పెట్టిన కామెంట్లు చదివి సభ్య సమాజం సిగ్గుతో తల దించుకుంటోందన్నారు. వైసీపీ అదొక పార్టీ, ఆయనొక అధినేతా? అని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. మనోహర్‌నాయుడు అవినీతి కూపంలో నుంచి బయటకు రావాలని హితవుపలికారు. జగన్ క్యాబినెట్ అంతా జైలుకు వెళ్లక తప్పదని స్పష్టం చేశారు. గతం లో పిచ్చి ప్రేలాపనలతో చెలరేగిపోయే కొడాలి నాని ఇప్పుడు ఎక్కడున్నాడు? చంద్రబాబు ఎన్నికల్లో గెలిస్తే ఆయనకు బూట్ పాలిష్ చేస్తానని కొడాలి గతంలో చెప్పాడు..చం ద్రబాబు గెలిచి ప్రమాణం చేసి 5 నెలలైనా బూట్ పాలిష్ చేయడానికి రాలేదే? బూట్ పాలిష్ చేసి చాలెంజ్‌ను నెరవేర్చుకోవాలని హితవుపలికారు.



## హైకోర్టు బెంచ్‌పై మంత్రి మండిపల్లి హర్షం

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు**

అమరావతి(చైతన్యరథం): కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు క్యాబినెట్‌లో ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమ వాసుల తరపున మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జగన్‌రెడ్డి గత ప్రభుత్వంలో చెప్పిన ఒక్క హామీ కూడా నీతి నిజాయితీతో ఎప్పుడూ అమలు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెల్లలోనే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకో వడం ఆనందంగా ఉందన్నారు. జగన్ మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడితే.. తమ నాయకుడు అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు.

# ఐదేళ్లలో రెచ్చిపోయిన గంజాయి ముఠాలు

- కనీసం పట్టించుకోని గత సీఎం
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఉక్కుపాదం
- ఆస్తులు జప్తు చేసేలా చర్యలు
- అసెంబ్లీలో హోం మంత్రి అనిత

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఏపీ హోం మంత్రి అనిత విమర్శించారు. ఏపీ అసెంబ్లీలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, వారిని కట్టడి చేసేందుకు తీసుకున్న చర్యలపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనిత సమాధానమిచ్చారు. ఐదేళ్లలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ పై జగన్ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని... దీంతో దుండగులు రెచ్చిపోయారని ఆమె తప్పుబట్టారు. ఆ ముఠాల కట్టడికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఏడు సార్లు సమీక్ష నిర్వహించారని మంత్రి అనిత తెలిపారు.

గంజాయి ముఠాలు, బ్లేడ్ బ్యాచ్ అసాంఘిక కార్యకలాపాలను కూకటివేళ్లతో పెకలించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. గంజాయి కట్టడికి చర్యలు చేపట్టామని... ప్రత్యేక టాస్క్ ఫోర్స్, సబ్ కమిటీని ఏర్పాటు చేశాం. యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి అడిషనల్ డీజీపీ స్థాయి వ్యక్తిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నాం. దీనికి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. బ్లేడ్ బ్యాచ్ నేరస్థులను గుర్తించి ప్రొఫైలింగ్ చేస్తున్నాం. నేరస్థులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నాం. అనుమానిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ఐదు నెలల్లో 25 వేల కిలోల గంజాయిని పట్టుకున్నాం. గంజాయి సాగు చేసినా, తరలించినా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నాం. వారి ఆస్తులు సైతం జప్తు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు హోం మంత్రి



అనిత వెల్లడించారు.

**సోషల్ మీడియా సైకోకు జగన్ మద్దతా?**

గత ఐదేళ్లతో పోలిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన 5 నెలల కాలంలో క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. మహిళలు, పిల్లలపై వేధింపులు 18 శాతం తగ్గాయన్నారు. గత ఐదేళ్లలో సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు, భూ ఆక్రమణలు విపరీతంగా పెరిగాయన్నారు. నోటితో మాట్లాడలేని, చెవితో వినలేని మాటలు వారు మాట్లాడారని మండిపడ్డారు. జగన్ ప్రోత్సాహంతో వేలాది పోస్టులు పెట్టారని ఆరోపించారు. సాక్షాత్తూ జగన్ తల్లి గురించి, చెల్లి పుట్టుక గురించి మాట్లాడి వ్యక్తిత్వ హననం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిండు సభలో ప్రజాప్రతినిధులే బూతులు మాట్లాడడం, అవమానించడం చూశామన్నారు. అలాంటి వారి కారణంగానే పీడీ యాక్ట్‌ను సవరించాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట కూర్చుని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వర్ర రవీంద్రా రెడ్డి సోషల్ మీడియా వ్యవహారంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని పేర్కొన్నారు. అలాంటి వాడి తరపున గత సీఎం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో దిశ చట్టం తెచ్చి దానికి చట్టబద్ధత లేకుండా చేశారన్నారు. దిశా యాప్ ఉంటే మహిళలపై నేరాలు జరగవన్నట్లుగా వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

## సంచార జాతుల సంక్షేమానికి పెద్దపీట

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి (చైతన్యరథం): సంచార జాతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర సంచార జాతుల అభివృద్ధి మండలి సభ్యులు మంత్రి సవితను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సంచార జాతుల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో వారికి ఉపాధి, నివాస భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. సీడ్ పథకం ద్వారా సంచార జాతులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. సంచార జాతుల మహిళలతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. సంచార జాతుల వారు స్థిర నివాసం ఉండేలా నివాస గృహాలను నిర్మించి ఇచ్చే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. వారి పిల్లలకు విద్యా సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంచార జాతుల్లో అక్షరాస్యత పెరిగితే తద్వారా వారు అన్ని రంగాల్లోనూ రాణించే అవకాశముందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆయా జాతుల్లో అక్షరాస్యతా శాతం పెంపుదలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. బీసీ ఏ గ్రూపులో ఉన్న సంచార జాతులకు సకాలంలో ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాలు కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంచార జాతుల అభివృద్ధి మండలి అధ్యక్షుడు గోరంట్ల శ్రీనివాసరావు, టీడీపీ బీసీ మేదరి సాధికార సమితి కన్వీనర్ దూళిపాళ్ల ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఎత్తిపోతల పథకాలు నిర్వీర్యం

**బీడుపడ్డ 4 లక్షల ఎకరాలు - అసెంబ్లీలో మంత్రి రామానాయుడు**



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేశారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. పుష్కర ఎత్తిపోతల పథకంలో భాగమైన తాళ్లూరు లిఫ్ట్ పైపుల లీకేజీలపై అసెంబ్లీలో గురువారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం చెప్పారు. లిఫ్ట్ స్కీమ్‌ల నిర్వహణ, మోటార్ల మరమ్మత్తులకు చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగా జగన్ వాటిని పట్టించుకోలేదని ఆరోపించా రు. అందుకే జగన్ హయాంలో 1040 లిఫ్ట్ స్కీములకు గానూ 450 స్కీమ్‌లు మూతపడ్డాయని తెలిపారు. జగన్ పాలన పాపం ఫలితంగా లిఫ్ట్ స్కీములు పనిచేయక 4లక్షల ఎకరాలు బీడుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్లూరు లిఫ్ట్ మాత్రమే కాదని.. రాష్ట్రంలో అన్ని లిఫ్ట్‌లు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాళ్లూరు లిఫ్ట్‌కు సంబంధించి పీఎస్‌సీ పైపుల స్థానంలో ఎమ్మెస్ పైపుల ఏర్పాటుకు అంచనాలు రూపొందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

**20 ఏళ్లు వెనక్కు.**

వైసీపీ ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థ 20 ఏళ్లు వెనక్కిపోయిందని నిమ్మల రామానాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని మండిపడ్డారు. సంక్షేమం పేరుతో జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. సీఎం చంద్రనాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు తీర్చే మంచి ప్రభుత్వం వచ్చిందని, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. జగన్ ఇసుకను దోపిడీకి వినియోగిస్తే..చంద్రబాబు ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. ఇసుక కొరత లేకుండా బోట్స్‌మన్ సొసైటీలను పెంచుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వారం రోజుల్లో ఓపెన్ రీచ్‌లు ప్రారంభమవుతాయని చెప్పారు.

ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా సొంత అవసరాలకు ఎటువంటి రుసుములు లేకుండా ఉచితంగా ఇసుక తీసుకెళ్లేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కానీ ఇసుకను బయటకు తీసుకెళ్లి విక్రయిస్తే ఉపేక్షించేది లేదని..కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్అండ్‌బీ రహదారుల్లో గుంతలను ముందుగా పూడ్చనున్నామని..తర్వాత రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.4500 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి చేపట్టిన పల్లె పండుగలో గుర్తించిన పనులను సంక్రాంతికే పూర్తిచేయనున్నామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రంలో 1080 ఎత్తిపోతల పథకాలు ఉంటే 450 మూతపడ్డాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## పౌరసరఫరాల హమాలీల కూలి రూ.3 పెంపు

- ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.25, ఇక నుంచి రూ.28
- జేఏసీ నాయకులతో మంత్రి నాదెండ్ల చర్చల్లో కుదిరిన ఒప్పందం
- తద్వారా 5791 మంది ముఠా కార్మికులకు లబ్ధి
- భవిష్యత్తులో మరింత మేలు జరిగేలా చూస్తామన్న మంత్రి

అమరావతి (చైతన్యరథం): పౌరసరఫరాల హమాలీల కూలి రేటు రూ.3 పెంచేందుకు ఆహార, పౌరసరఫరాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ అంగీకరించారు. తద్వారా 252 ఎమ్ఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న 5791 మంది ముఠా కార్మికులకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. పౌరసరఫరాల శాఖ ముఠా కార్మికుల జేఏసీ నాయకులతో వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి నాదెండ్ల గురువారం సమావేశం అయ్యారు. వారితో చర్చలు జరిపిన అనంతరం హమాలీల కూలి రేటు క్వింటాకు రూ. 25 నుండి రూ. 28కి పెంచేందుకు మంత్రి నాదెండ్ల అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా



జేఏసీ నాయకులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సావధానంగా విన్నారు. మరో సమావేశంలో సంబంధిత సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కరిద్దామని వివరించారు. మంత్రి నిర్ణయంతో జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ హమాలీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కూటమి ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా హమాలీలకు కూలి రేటు పెంచిందన్న విషయం గుర్తుచేశారు. పౌరసరఫరాల ముఠా కార్మికులకు భవిష్యత్తులో మరింత మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వీరపాండియన్, ఎండీ. మన్‌వీర్ జిలానీ, సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, రాష్ట్ర నాయకులు శేఖర్, శివ శంకర్, పీవీ యోహాన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, రాష్ట్ర నాయకులు, కోట్ల మరియదాసు, బండారు శ్రీనుబాబు, బాషా, లక్ష్మణ్ రావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యలో సెల్ఫ్‌ఫైనాన్స్ విధానం తెచ్చిన జగన్ రెడ్డి..

# కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం విడ్డూరం

- పేద విద్యార్థుల వైద్యవిద్య కలల్ని ఛిద్రం చేశారు
- కొత్త వైద్య కళాశాలల నిర్మాణాన్ని గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- రూ. 8540 కోట్లకు రూ.1400 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు
- అరకొర సౌకర్యాలతో కళాశాలల ప్రారంభం
- రెండో సంవత్సరం విద్యార్థులకు గదుల్లేక షెడ్లల్లో పాఠాలు చెప్పాల్సిన దుస్థితి
- మండలిలో సభ్యుల ప్రశ్నలకు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణ



అమరావతి (చైతన్యరథం): వైద్య విద్యలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చిందే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గతం మరిచి ఇప్పుడు ఆయన చేస్తున్న విమర్శలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి గురువారం శాసనమండలిలో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులకు తామెందుకు బాధ్యులమవుతామన్నారు. రాష్ట్రానికి ఇస్తామన్న ఎంబీబీఎస్ సీట్లను వద్దని పేర్కొంటూ జాతీయ వైద్య మండలికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిన విషయం వాస్తవమేనా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ అటువంటి దేమీ లేదన్నారు. ఇస్తామన్న వైద్య కళాశాలల్ని వద్దనే సమస్యే లేదన్నారు. జగన్ హయాంలో రెండో విడతలో నిర్మాణం ప్రారంభించిన మదనపల్లి కళాశాల విషయం లో రూ.475 కోట్లకు గాను రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, మార్కాపురం కళాశాలకు రూ.475 కోట్లకు గాను రూ.46 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఆదోని కళాశాల విషయంలో కూడా కేవలం 10శాతం నిధుల్ని మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. పులివెందుల వైద్య కళాశాలకు రూ.500 కోట్లకు గాను రూ.293 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మిగతా రూ. 207 కోట్లు రెండు నెలల్లో ఖర్చు చేయడం సాధ్యమా.. కాంట్రాక్టర్లు ముందుకొస్తారా అని మంత్రి ప్రశ్నించారు. సెకండ్ ఫేజ్‌లోని 5వైద్య కళాశాలల్లో పులివెందులతో పాటు మదనపల్లె కాలేజీలో 6 శాతం పనులే జరిగాయన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తరగతులు మొదలు పెట్టాల్సి ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఎలా సాధ్యమవుతుందన్నారు. ఐదేళ్లలో కానిది రెండు నెలల్లో పూర్తిచేయడం ఎలా సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వం వైద్యకళాశాలల నిర్మాణాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తే ఇప్పుడెలా తరగతులు మొదలుపెట్టగలమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అనాలోచిత, లోపభూయిష్టమైన విధానాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందని మంత్రి సత్యకుమార్ విమర్శించారు.

## వైద్యవిద్య కలలు ఛిద్రం చేశారు

వైద్య కళాశాలల నిర్మాణానికి అవసరమైన రూ. 8,540 కోట్లకు గాను రూ.1400 కోట్లను మాత్రమే ఖర్చు చేసి, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసాన్ని సృష్టించి, వైద్య విద్య చదవాలనుకున్న పేద విద్యార్థుల కలల్ని ఛిద్రం చేసిందన్నారు. మొదటి విడత కాలేజీలతో పాటు, రెండో విడతలోని పులివెందుల వైద్య కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా.. అని వైసీపీ సభ్యులనుద్దేశించి మంత్రి ప్రశ్నించారు. చేసిందంతా చేసి కూటమి ప్రభుత్వంపై బురదజల్లడం సమంజసం కాదన్నారు. విజయనగరం వైద్య కళాశాలకు రూ.500 కోట్లు నాబార్డు నిధుల్లో కూడా కేవలం రూ.103 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. గతేడాది ప్రారంభించిన రాజమండ్రి వైద్య కళాశాల విషయంలో కూడా ఇదే జరిగిందని, రూ.475 కోట్లకు గాను కేవలం రూ.28 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అరకొర సౌకర్యాలతో వైద్య కళాశాలల్ని ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రెండో సంవత్సరాని కొచ్చిన వైద్య విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి గదుల్లేవని, షెడ్లు వేసి పాఠాలు చెప్పాల్సిన దౌర్భాగ్యం నెలకొందన్నారు. హాస్టళ్లు, ల్యాబులు, బోధనా సిబ్బంది, పరికరాలు, మౌలిక సదుపాయాలు లేకుండా వైద్య కళాశాలల్ని ఎలా ప్రారంభించారో ఆశ్చర్యం కలుగుతోందని మంత్రి సత్యకుమార్ అన్నారు.

## ప్రయత్న లోపం ఉండదు

కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడడంలో ఏ మాత్రం ప్రయత్న లోపముండదనీ, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నందున ఆ దిశగా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) నుండి లేఖ అందిన వెంటనే 2024-25 కాలంలో మౌలిక సదుపాయాల లోటుపాట్లు, తరగతులు ప్రారంభించటానికి ఫ్యాకల్టీ కొరత వంటి అంశాలపై వాస్తవిక సమాచారాన్ని రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు తెలియచేశారన్నారు. బోధనా సిబ్బంది కొరతతో పాటు సివిల్ పనుల కొనసాగింపు, పరికరాల సేకరణలో కూడా జాప్యం జరిగిందన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ లేఖ(లెటరాఫ్ ఇంటెంట్) అందిన తరువాత జాతీయ వైద్య కమిషన్ నిబంధన ప్రకారం అనుమతి లేఖ పొందడం కోసం నిర్ణీత ప్రమాణాల మేరకు అన్ని మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ లభ్యతను నిర్ధారిస్తూ సంబంధిత శాఖ కార్యదర్శి లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సి వుంటుందని మంత్రి వివరించారు. లోటుపాట్ల దృష్ట్యా ప్రభుత్వం అటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అందుబాటులో వున్న స్వల్ప వ్యవధిలో లోటుపాట్లను సరిచేయుటం సాధ్యం కానందున పులివెందుల వైద్య కళాశాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితిని ఎన్ఎంసీకి వైద్య విద్య సంచాలకులు తెలియచేశారని చెప్పారు. పులివెందుల వైద్య కళాశాలలో 47.5 శాతం బోధనా సిబ్బంది లేరని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 320 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే పులివెందులకు వెళ్లేందుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదని మంత్రి సత్యకుమార్ వివరించారు.

సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంపై సభ్యులడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రతి వైద్య కళాశాలకు దాదాపు రు.600 కోట్ల మూలధన పెట్టుబడి, ఏటా రు.135 కోట్ల నిర్వహణా వ్యయం అవసరమవుతుందన్నారు. స్వయం సమృద్ధితో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య పరిశోధనా సంస్థ(ఏపిమెర్)ను ఏర్పాటు చేసిందన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ కింద వసూలైన మొత్తాన్ని ఈ సంస్థ ఖాతాకు జమ చేసి ఆ మొత్తాన్ని ప్రస్తుతమున్న కళాశాలలతో పాటు కొత్త వైద్య కళాశాలల అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాల్సి వుంటుందన్నారు. మొత్తం సీట్లలో 50 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద కేటాయిస్తారని, ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా వీటిని అభ్యర్థులకు కేటాయిస్తారని మంత్రి వివరించారు. ఇన్‌సర్వీస్ రిజర్వేషన్లపై సభ్యులడిగిన మరో ప్రశ్నకు ఆయన బదులిస్తూ ప్రభుత్వ నిర్వహణలోని సెకండరీ, టెరిటరీ ఆరోగ్య సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయటానికి స్పెషలిస్టుల అవసరాల ఆధారంగా ఇన్‌సర్వీస్ రిజర్వేషన్లు ఇస్తున్నామన్నారు. దేశంలో వైద్య విద్య డిమాండ్, అవసరం, సీట్ల లభ్యత ఆధారంగా కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయని మంత్రి సత్యకుమార్ వివరించారు.

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయానికి చెందిన రూ.400 కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ నిధుల్ని వెనక్కి తీసుకొచ్చిందని మంత్రి వివరించారు. కేంద్ర ప్రాయోజిత నిధుల్ని కూడా దారిమళ్లించారన్నారు.

# పెన్షన్ దారులకు వెసులుబాటు

- రెండు నెలపాటు వరుసగా తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి మొత్తం చెల్లింపు
- పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణిస్తే, భార్యకు మరుసటి నెలలో వితంతు పెన్షన్ మంజూరు
- అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీని సరళతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిందని, రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని తీసుకోవచ్చని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

మొదటి నెలలో పెన్షన్ తీసుకోకపోయినా రెండో నెలలో రెండు నెలల పెన్షన్ మొత్తాన్ని కలిపి ఇస్తారని, ఒకవేళ రెండు నెలపాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే ఆ రెండు నెలల మొత్తాన్ని కలిపి మూడో నెలలో మూడు నెలల పెన్షన్ మొత్తం ఒకేసారి అందజేస్తారని మంత్రి తెలిపారు. వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోతే వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి ఆ పెన్షన్ ఆపివేస్తారన్నారు. వారు తిరిగి స్వస్థలానికి వచ్చిన తర్వాత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే తిరిగి పెన్షన్ పునరుద్ధరిస్తారన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని ఆకస్మాత్తుగా మరణించిన పక్షంలో అతని భార్యకు మరుసటి నెలలోనే వితంతు పెన్షన్ మంజూరు చేస్తారని మంత్రి తెలియజేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం అధికారికగా ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ మేరకు జిల్లాస్థాయిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, క్షేత్రస్థాయిలో సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు మంత్రి శ్రీనివాస్ ఒక ప్రకటనలో వివరించారు.



టీడీపీ సభ్యత్వ నమోదు..

## రాష్ట్రంలోనే ముందంజలో టీడీ జనార్ధన్ స్వగ్రామం

అమరావతి (చైతన్యరథం): టీడీపీ అగ్రనాయకుడు టీడీ జనార్ధన్ స్వగ్రామం ఎన్‌టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్రంలోనే ముందంజలో నిలిచింది. అత్యంత వేగంగా అత్యధికంగా 82 శాతం సభ్యత్వ నమోదు జరిగింది. సభ్యత్వం తీసుకున్న వారికి గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. దత్తత గ్రామాలైన గంగవల్లి, పొచవరం గ్రామాల్లో కూడా సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా టీడీ జనార్దన్ ఉన్న సమయంలో 2003లో కూడా పార్టీ సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపడం విశేషం.



ఐఎస్‌బీ హైదరాబాదు క్యాంపస్‌కు

# రామోజీ ఫౌండేషన్ రూ.30 కోట్ల విరాళం

హైదరాబాద్ (చైతన్యరథం): హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)కు రామోజీ ఫౌండేషన్ రూ.30 కోట్ల విరాళం అందజేసింది. ఈ నిధులతో 430 సీట్లతో ఆధునిక సౌకర్యాలతో నూతన ఆడిటోరియం నిర్మాణం చేపడతారు. అంతర్జాతీయ సమావేశాలు, పరిశోధన సదస్సులు, ఇతర విద్యా సంబంధిత సదస్సుల నిర్వహణకు ఈ ఆడిటోరియం ఉపయోగపడుతుంది.

భూరి విరాళం ఇచ్చిన రామోజీ ఫౌండేషన్‌కు ఐఎస్‌బీ చైర్‌పర్సన్ హరీష్ మన్వానీ ధన్యవాదాలు తెలియజేశారు. రామోజీ ఫౌండేషన్ విరాళం ద్వారా ప్రపంచస్థాయి విద్యా సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

రామోజీ ఫౌండేషన్ ట్రస్టీ కిరణ్ మాట్లాడుతూ, రామోజీ రావు స్మృతిని గౌరవిస్తూ ఈ విరాళం ద్వారా విద్యా రంగానికి సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు.

## మత్స్యకార సమాజానికి కీలకమైన కృషి చేయాల్సిన అవసరం ఉంది : ఎంపీ కలిశెట్టి



.శ్రీకాకుళం (చైతన్యరథం): ప్రపంచ మత్స్యకార దినోత్సవం 2024ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు మరియు ఐ.టీ అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ... మత్స్యకారుల సంక్షేమం గురించి ప్రాముఖ్యతను వివరించారు. మత్స్యకార సమాజానికి కీలకమైన కృషి చేయాల్సిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారుల పిల్లలు క్రీడా రంగంలో విశేష ప్రతిభ చూపగల సత్తా కలిగి ఉన్నారని, తమ ప్రతిభను వెలికితీయడానికి క్రీడా రంగంలో మరింత ప్రోత్సాహం అవసరమని సూచించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటమే కాకుండా ప్రపంచ స్థాయిలో మత్స్యకార సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో సహాయపడతాయని తెలిపారు. అలాగే, మత్స్యకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వివిధ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. మత్స్యకారుల కృషి సమాజానికి ఎంతో ప్రాముఖ్యమని, వారి అభివృద్ధికి కావలసిన అన్ని రకాల మద్దతు ప్రభుత్వం నుంచి అందుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొంత మందికి ఎంపీ అప్పలనాయుడు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార శాఖ ముఖ్య అధికారులు కుట్టం లక్ష్మణ్ కుమార్ (డైరెక్టర్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్), పుచ్చ ఈశ్వరరావు (డైరెక్టర్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్), మైలపల్లి నరసింహారావు, మైలపల్లి త్రినాధరావు, డీజీఎం ఆనందరావు, రణస్థలం దుమ్ము అశోక్, కోరాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై దృష్టిసారించాలి



ఇచ్ఛాపురం(చైతన్యరథం): గంజాయి అక్రమ రవాణాపై దృష్టిసారించాలని, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. బుధవారం ఇచ్ఛాపురం టౌన్ పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులు, కేసు ఫైల్స్‌ను తనిఖీచేసి కేసులు దర్యాప్తుపై ఆరా తీశారు. పెండింగ్ కేసులు దర్యాప్తును వేగ వంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, సైబర్ మోసాలపై నమోదైన కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనం తరం పురుషోత్తపురం చెక్‌పోస్టును తనిఖీచేశారు. కార్యక్రమంలో డీఎస్పీ అప్పారావు, సీఐమీసాల చిన్నమనాయుడు, ఎస్‌ఐలు చిన్నమనాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు సహకరించాలి

శ్రీకాకుళం (చైతన్యరథం): సైబర్ నేరాల నియంత్రణకు బ్యాంకు అధికారులు సహకరించాలని ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి కోరారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో పలు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు అందించారు. చోరీల్లో కంటే సైబర్ నేరాల్లోనే ఎక్కువగా నగదు పోగొట్టుకున్న బాధితులు ఉన్నారని ఆయన తెలిపారు. 2023లో సైబర్ నేరాల కారణంగా బాధితులు రూ.1.15 కోట్లు పోగొట్టుకుంటే ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.21.85 కోట్లు కోల్పోయారని వెల్లడించారు. జిల్లాలో ప్రధానంగా నిరక్ష్య రాసులు, గిరిజనులు సైబర్ మోసాలకు గురై మొత్తంగా పోగొట్టు కుంటున్నారని తెలిపారు. ఇటువంటి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సరైన గుర్తింపు కార్డు ఉంటేనే ఖాతా తెరవాలన్నారు. నాన్ లోకల్ వ్యక్తులకు ఖాతా తెరిచే సందర్భాల్లో అనుమానం వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎక్కువగా లావాదేవీలు జరిగే అనుమానాస్పద బ్యాంక్ అకౌంట్లపై నిఘా పెట్టాలన్నారు. ఫేక్ లోన్ యాప్‌లు, సామాజిక మాధ్యమాల్లో పంపే లింకులు, ఓటీపీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసాల కేసుల్లో సమయం చాలా ముఖ్యమని చెప్పారు. సరైన సమయంలో బ్యాంక్ అధికారులు సమాచారం ఇస్తే మోసాలకు పాల్పడే వారిని అరెస్ట్ చేయవచ్చని స్పష్టం చేశారు. బ్యాంక్‌లు, ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు తప్పని సరిగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు పాల్పడిన బాధితులు 1930 నెంబర్‌కి సంప్రదించాలని సూచించారు.

# జీసీసీ బలోపేతానికి కృషి చేస్తా : కిడారి శ్రావణ్

- గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ గిడ్డంగులను పరిశీలన



శృంగవరపుకోట (చైతన్యరథం) : జీసీసీ బలోపేతానికి కృషి చేస్తానని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం జీసీసీ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ గిడ్డంగులను ఆయన పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్.కోటలో పర్యటించిన శ్రావణ్ కుమార్‌కు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శృంగవరపు కోట మండల కేంద్రంలో ఉన్న గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ గిడ్డంగలను పరిశీలించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో తనకు జీసీసీ చైర్మన్‌గా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ జీసీసీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జీసీసీ పరిధిలో ఉన్న గిడ్డంగులును మొత్తంగా శిధిలావస్థలో ఉన్న వాటిని పర్యవేక్షించారు. అవసరమైన చోట గిడ్డంగులు మరమ్మత్తులు మరియు నూతన గిడ్డంగులు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే గిరిజన ఉత్పత్తులు సేకరించడమే కాకుండా వాటిని బాహ్య ప్రపంచానికి తెలియజేసే విధంగా జీసీసీ బాధ్యత వ్యవహరిస్తుందనీ అన్నారు. యస్.కోట కార్పొరేషన్ భవనాలు చాలాకాలం నుండి నిరుపయోగంగా ఉండటంతో శిథిలావస్థకు చేరుకొన్నాయి. గిడ్డంగులు మరమ్మతులు చేయించి ఖాళీ ప్రదేశంలో కోల్డ్ స్టోరేజ్‌లో ఏర్పాటు చేసి మన్యం ప్రాంత వాసులకు, ఎస్‌కోట వాసులకు ఉపయోగకరంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దా తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, ఎస్.కోట టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, జీసీసీ డైరెక్టర్ దాసరి లక్ష్మి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెక్క కిరణ్‌కుమారు, జీసీసీ మేనేజర్ మురళి, సూపర్డెంట్ హేమ, సేల్స్‌మాన్ అప్పల దొర, ముత్యాలు, అప్పలస్వామి, శంకర్, అప్పన్న దొర, మహిళా నాయకులు సుశీల, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తల ఇల్లు దగ్ధం... నేతల ఆర్థిక సాయం

మారేడుమిల్లి (చైతన్యరథం): వేటుకూరులో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొక్కులూరి హేమంత్ కుమార్ ఇల్లు బుధవారం ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ. రెండు లక్షలు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు హేమంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ ఇనస్పెక్టర్ ఏసుబాబు, వీఆర్వో దొర ఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. హేమంత్ కుమార్ ఇల్లు ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణసాయంగా రూ.20వేలు నగదు పంపించినట్లు కూటమి పార్టీల నేతలు తెలిపారు. వీరంతా వేటుకూరు వెళ్లి బాధిత కుటుంబానికి ఈ మొత్తాన్ని అందించారు. మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు గురుకు శేషుకుమార్, మల్ల దుర్గాప్రసాద్, నాయకులు బీశెట్టి అప్పాజీ, సత్య, షేక్బుఖాన్, కర్రి సన్యాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చింతలపూడి గ్రామంలో పి.సత్యనారాయణకు చెందిన తాటాకిల్లు బుధవారం అగ్నిప్రమాదంలో కాలి బూడిదైంది. ఇంట్లో దాచుకున్న రూ.1.5 లక్షల నగదు, బంగారు ఆభరణాలు, వస్తుసామగ్రి కాలిపోయి ందంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ మహిళా నాయకురాలు శ్యామల వరలక్ష్మి పరామర్శించి ధైర్యం చెప్పారు.



## అరక లోయలో 8.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



చింతపల్లి, పాడేరు (చైతన్యరథం): మన్యం వ్యాప్తంగా మూడు రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత గురువారం అత్యల్పంగా అరకులోయలో 8.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి తెలిపారు. డుంబ్రిగుడలో 9.2, జి. మాడుగులలో 9.4, ముంచంగిపుట్టులో 10.3, అనంతగిరిలో 11.0, చింతపల్లిలో 11.5, పాడేరులో 12.8, కొయ్యూరులో 14.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మినుములూరు కాఫీ బోర్డు వద్ద బుధవారం 11 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని ఎస్ఎల్‌టీ రమేష్ తెలిపారు.

## విద్యార్థుల సమస్యలపై మంత్రికి వినతి




(చైతన్యరథం): ఉత్తరాంధ్ర జిల్లాలో చదువుతున్న ఒడియా విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ప్రభుత్వ విప్ అశోక్‌తో కలిసి అపోటా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర పాడి, బృందావన్ దొళాయిలు ఆయనకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12 వేల మంది ఒడియా విద్యార్థులు చదువుతుంటే 450 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు సబ్జెక్టు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. ఆదర్శ పాఠశాలల్లో ప్రథమ భాషగా ఒడియా చదువుకునే అవకాశం కల్పించాలని విన్నవించారు. ఒడియా లాంగ్వేజ్ పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలులో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో నాణ్యతాప్రమాణాలు పాటించాలని వ్యవసాయశాఖ జేడీ కె.త్రినాథస్వామి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. రైతు ధాన్యం సిద్ధం చేసినట్లు సమాచారం వచ్చిన వెంటనే గ్రామ సచివాలయం సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఆపరేటర్ కళ్లానికి వెళ్లి తేమ, పొల్లు, చెడిపోయిన ధాన్యం శాతాన్ని గుర్తించాలన్నారు. 17 శాతం కంటే తేమ ఎక్కువగా ఉంటే కళ్లంలో ధాన్యాన్ని ఆరబెట్టించి తేమ శాతం తగ్గిన తరువాత కొనుగోలు చేయాలన్నారు.

# ప్రతి టీడీపీ కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

- రూ.100తో రూ. 5 లక్షల భీమా వర్తిస్తుంది : గోరంట్ల రవిరామ్ కిరణ్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా లభిస్తుందని టీడీపీ హెల్త్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పిడింగోయ్య గ్రామ పంచాయితీ బుచ్చియ్య నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ... ప్రతి కార్యకర్తకు గుర్తింపు తీసుకుని రావడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల వరకు ప్రమాధ భీమా వర్తిస్తుందన్నారు. కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందిస్తుందని, కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యుల ఉపాధికి సహకారం అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్ని వాసుదేవరావు, పిడింగోయ్య, మట్ట శ్రీను, కోరాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట నియోజకవర్గంలో ముమ్మరంగా పార్టీ సభ్యత్వాలు



కొత్తపేట మండలంలోని గొలకోటివారిపాలెంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం జరిగింది. స్థానికులు అత్యధిక సంఖ్యలో టీడీపీ సభ్యత్వాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు,గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క కుమార్,భీర ఇస్సాక్, గొలకోటి యేసు,చిలకలపూడి సుబ్రహ్మణ్యం, గొలకోటి జగన్మోహన్, సరెళ్ళ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో ముందుకు వెళ్లాలి : గోరంట్ల బుచ్చయ్య చౌదరి

రాజమహేంద్రవరం /అమరావతి (చైతన్యరథం): 2027లో వచ్చే గోదావరి పుష్కరాల నిర్వహణకు ఇప్పటి నుంచే సమర్థ కార్యాచరణ, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, చివర్లో హడావుడిగా పనులు చేస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. అసెంబ్లీలో బుధవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 10 కోట్ల మంది వచ్చే అవకాశం ఉందని.. అందుకు తగిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. జడ్పీ, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. దేవీపట్నం నుంచి అంతర్వేది వరకు, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు, అక్కడ వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయ కమిటీ వేసి ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసి పనులు ప్రారంభిస్తే పుష్కరాల నాటికి ఇబ్బంది ఉండదన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి, వసతుల కల్పన చేపట్టాల్సి ఉందని సూచించారు.

## వంగలపూడి ఇసుక రీచ్‌ల అనుమతులు రద్దు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): కోరుకొండ, సీతానగరం మండలం వంగలపూడి-1, 2 ఇసుక రీచ్ల అనుమతులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్నరాముడు తెలిపారు. బుధవారం ఆయన ఆర్డీవో. మైన్స్, ఇతర అధికారులతో కలిసి వంగలపూడి ఇసుక రీచ్ పాయింట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మైసర్స్ పాన్ ఇండియా ప్రాజెక్టు వారికి ఇక్కడ ఓపెన్ ఇసుక రీచ్ పాయింట్ల వద్ద ఇసుక తవ్వకం లావాదేవీలు నిర్వహించేందుకు ఈ నెల 11 నుంచి వచ్చే ఏడాది మే 10 వరకు ఆరు నెలల కాలవ్యవధికి అనుమతులు ఇచ్చినప్పటికీ.. ప్రభుత్వం నిర్దేశించిన తవ్వకం ఛార్జీల కంటే అధికంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వంగలపూడి-1 రీచ్ పాయింట్లో ఒక టన్ను ఇసుకకు తవ్వకం ఛార్జీ రూ.67.59గా, వంగలపూడి-2లో రూ.70.19గా నిర్దేశించగా వీటిని ఉల్లంఘిస్తూ రూ.200 నుంచి రూ.500 మధ్యన వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో క్షేత్రస్థాయిలో తనిఖీ చేశామన్నారు. వాస్తవ పరిస్థితిని పరిశీలించి తక్షణం అనుమతులు రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో మరొక ఏజెన్సీని గుర్తించి అనుమతి ఉత్తర్వులు జారీ చేస్తామని జేసీ తెలిపారు. ట్రాక్టర్, ఎడ్లబండి ద్వారా ఇసుక రవాణా వ్యవస్థను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓపెన్ రీచ్ల వద్ద ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మాత్రమే వినియోగదారుల నుంచి ఇసుక తవ్వకం ఛార్జీలు వసూలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవం



పెరవలి : మత్స్యకార దినోత్సవం సందర్భంగా పెరవలి మండలం తీపర్రు సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌ను సన్మానించి ఉత్తమ మత్స్యకార సంఘం అవార్డుతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనను జిల్లాలోని ధవిశేశ్వరం ఇసుక రేవు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించినట్లు చెప్పారు. మత్స్యకారులకు మరిన్ని సేవలందించే దిశగా పనిచేయాలని జిల్లాకలెక్టర్ ప్రశాంతి సూచించారన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జెడీ వి. కృష్ణారావు, ఎడీఈ షేక్ దిల్షాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ డెయిరీపై సభాసంఘం

విశాఖ డెయిరీపై సభా సంఘం వేయాలని శాసనసభ నిర్ణయించింది. సభ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నాక స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డెయిరీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, డెయిరీని రైతులకు కాకుండా చేసి ఓ కుటుంబం సొంత ఆస్తిలా ఉపయోగించుకుంటున్నదని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, డెయిరీలో చాలా అక్రమాలు ఉన్నాయని, వాటిని తొక్కి పెడుతున్నారన్నారు. అన్ని డెయిరీలు పాల సేకరణ ధర పెంచుతుంటే విశాఖ డెయిరీ తగ్గించి రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. సొసైటీ కింద ఏర్పాటైన డెయిరీని కంపెనీగా మార్చేసి కొందరు తమ చేతుల్లో ఉంచుకున్నారని, రైతుల పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు.

# వికటించిన మధ్యాహ్న భోజనం

●తొమ్మిది మంది విద్యార్థులకు అస్వస్థత... పరామర్శించిన చింతమనేని



దెందులూరు (చైతన్యరథం): మండలం జోగన్నపాలెం ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురయ్యారు. వారికి గోపన్నపాలెం పీహెచ్సీలో ప్రాథమిక వైద్యం చేయించిన అనంతరం.. మెరుగైన సేవల నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పాఠ శాలలోని గ్యాస్ పొయ్యి పని చేయ కపోవడంతో వంట నిర్వాహకురాలు ఇంటి వద్ద బంగాళదుంప కూర వండి తీసుకొచ్చారు. పాఠశాలలో మొత్తం 21 మంది విద్యార్థులు ఉడికీ ఉడకని కూర తినగా-అందులో 9 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిని ఉపాధ్యాయులు గోపన్నపాలెం పీహెచ్సీకి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, డీఎంహెచ్వో శర్మిష్ఠ పీహెచ్సీలో విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయిని ఎం.సుజాతకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డీఈవో ఎం. వెంకటలక్ష్మమ్మ తెలిపారు. అస్వస్థతకు గురైన 9 మంది చిన్నారుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చిన్నపిల్లల వైద్యులు శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, దీపక్ తెలిపారు.

## 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము

●హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



చింతలపూడి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం 48 గంటల కంటే ముందుగానే తమ ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు జమ చేస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని అప్పటి సీఎం జగన్ మాటిచ్చినా క్షేత్ర స్థాయిలో ధాన్యం సొమ్ముల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. చివరికి ధాన్యం సొమ్ములు ఇతర అవసరాలకు మళ్లించి అన్నదాతలను గత ప్రభుత్వం ముంచేసింది. రబీకి పెట్టుబడి కోసం చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి., ఖరీఫ్ పెట్టుబడికి చేతిలో చిల్లి గవ్వలేక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు దఫాలుగా రూ.145.55 కోట్లు, రూ.47.53 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించింది. ఇకపై ధాన్యం తోలిన 48 గంటల్లోగా జమ చేస్తామని ప్రకటించింది. 'ధాన్యం రైతులకు వేగంగా చెల్లింపులు జరుగుతున్నాయి. ఎక్కడన్నా ఇంకా బకాయిలుంటే త్వరలోనే వారి ఖాతాల్లో జమవుతాయి.' అని ఏలూరు పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీలక్ష్మి తెలిపారు. రైతులకు ధాన్యం అమ్మేందుకు ఇబ్బందులు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం వాట్సాప్లో కొత్త ఫీచర్ ప్రవేశపెట్టింది. 73373 59375 నంబరుకు రైతులు హాయ్ అని సందేశం పంపిస్తే చాలు., ధాన్యం అమ్మడానికి షెడ్యూల్ బుక్ చేసుకునే సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. రైతు పేరును ధ్రువీకరించాక., కొనుగోలు కేంద్రాన్ని ఎంపిక చేసుకొని ఇష్టం వచ్చిన తేదీన కొనుగోలు కేంద్రంలో అమ్మేందుకు స్లాట్ బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

## అప్పుల భారంతో కౌలు రైతు ఆత్మహత్య

నూజివీడు (చైతన్యరథం): వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చలేక ఓ కౌలు రైతు గడ్డి మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఏలూరు జిల్లా నూజివీడు మండలం లీలానగర్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు., ముసునూరు మండలం రమణక్కపేటకు చెందిన నాగబోయిన రాజశేఖర్(28) లీలానగర్, రమణక్కపేట ప్రాంతాల్లో ఐదేళ్లుగా ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకుని వరి, మొక్కజొన్న, మామిడి సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చలేక మంగళవారం తాను సాగు చేస్తున్న లీలానగర్ ప్రాంతంలోని పొలంలో గడ్డి మందు తాగారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా విషయం తెలపడంతో వారు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న రాజశేఖర్ను కుటుంబ సభ్యులు తొలుత నూజివీడులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఆయన మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ తెలిపారు.

చైతన్యరథం

## ఇరిగేషన్ సమస్యలు పరిష్కరించండి

● అసెంబ్లీలో మంత్రిని కోరిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖకు సంబందించి ప్రధానంగా ఉన్న మూడు సమస్యలకు పరిష్కారం చూపాలని గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ... 1276 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయిర్‌గా చేసేందుకు 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించినా... గత వైసీపీ పాలనలో సొమ్మును డ్రా చేయటంతో పాటు అక్రమంగా మట్టిని దోచేశారని విమర్శించారు. ఈ బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చి పర్యటక ప్రాంతంగా అభివృద్ది చేయాలని కోరారు. అలాగే పోలవరం - ఏలూరు కాలువల అనుసంధానం కోసం రూ.15.60 కోట్లు కేటాయించినా గత ప్రభుత్వం అలసత్వం వల్ల నిర్మాణం ఆలస్యం కాగా నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. అంచానా విలువ రూ.32 కోట్లకు పెరిగిందని, పోలవరం ఏలూరు కాలువను అనుసంధానం చేయాలని, అలానే రామవరప్పాడు, ఎనికేపాడు, జక్కుల, నెక్కలం ప్రాంతాల్లో ఏలూరు కాలువపై పైవంతెనలను నిర్మాణం చేయాలని కోరారు. గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరి కళాశాలకు ప్రహరి, రెయినింగ్ పాడయిపోయాయని వాటికి నిధులు కేటాయించాలని యార్లగడ్డ వెంకట్రావు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

రెండు కిడ్నీలు ఫెయిలై అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొప్పనాతి నాగలక్ష్మీ తన కిడ్నీ ఆపరేషన్ కోసం తక్షణ ఆర్థిక సాయం కోరుతూ సీఎంఆర్ఎఫ్ కింద లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.వో.సి)కి ఎంపి కేశినేని శివనాథ్ సాయంతో అర్జీ పెట్టుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.1లక్ష యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్.వో.సి పత్రాన్ని గురువారం కొప్పనాతి నాగలక్ష్మీ కుమారుడు కొప్పనాతి శ్యామ్ సుందర్‌కి ఎంపి కార్యాలయ సిబ్బంది అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వో.ఎస్.డి ఎ.వెంకటరత్నం, ముల్పూరి కిషోర్ పాల్గొన్నారు.



రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య గురువారం జగ్గయ్యపేటలోని నెట్టెం శ్రీరఘురామ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురామ్ మునియ్యని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉంది

◆కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హర్షణీయం : గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృధికి ఎన్డీయే కూటమితోనే సాధ్యమని, అందుకు కట్టుబడి ఉన్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం 3 రాజధానుల పేరిట ప్రజల మధ్య చిచ్చు పెట్టిందని, తమది చేతల ప్రభుత్వం అని, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయటానికి తమ నాయకుడు నారా చంద్రబాబు ప్రణాళికలు రూపొంది స్తున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు తాము ఏకగ్రీవంగా మద్దతు తెలిపి-ామన్నారు. ఎలక్ట్రానిక్స్ మరియు డేటా సెంటర్ పాలసీ తీసుకొని రావటంతో ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విప్లవానికి నాంది పలికిందని, ఇది నారా లోకేష్ కృషితోనే సాధ్యమైందన్నారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్‌ల తయారీ చేస్తున్న ఫాక్స్‌కాన్, షాటమీ, జియోని, మైక్రోమ్యాక్స్, కార్బన్ అండ్ సెల్‌కాన్ కంపెనీలు గత టీడీపీ హయాంలోనే ప్లాంట్లను ఏర్పాటు చేశాయని ఫలితంగా వేలాది మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. కడప, చిత్తూరు, నెల్లూరుకు దగ్గర ఉండే విధంగా శ్రీసిటీని ఏర్పాటు చేసామని, నేడు కర్నూల్‌లో డ్రోన్ పరిశ్రమ, మెడికల్ డివైజ్ పరిశ్రమ-విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోతున్నట్లు నారా లోకేశ్ ప్రకటించడంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందనే విషయం మరోసారి నిరూపితమైం దన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభు త్వం పనిచేస్తుందన్నారు.

## చెత్త సేకరణలో కూడా దోపిడీ చేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ : ప్రత్తిపాటి



అమరావతి (చైతన్యరథం): దేశంలో చెత్త మీద కూడా పన్ను వేసిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ఈరోజు జరిగిన చర్చలో మాట్లాడుతూ పన్ను చెల్లించకపోతే చెత్త తెచ్చి ఇంటి ముందు వేస్తామని ప్రజలను బెదిరించిన చెత్త ప్రభుత్వం నాటి వైసీపీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. జగన్ జమానాలో అనేక చోట్ల ఇంటి పన్ను కంటే నాలుగైదు రెట్లు ఎక్కువగా చెత్త పన్ను వసూలు చేశారనీ ప్రత్తిపాటి అన్నారు. చెత్త సేకరణ కోసం వాడిన డబ్బాల కొనుగోలులో వందల కోట్ల దోపిడీకి జరిగిందని, ఈ అవినీతిపై విచారణ చేయాల్సిందిగా మున్సిపల్ శాఖా మంత్రిని ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చెత్త పన్నును రద్దు చేసినందుకు సిఎం చంద్రబాబుకి ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు క్రైస్తవుల పక్షపాతి

◆ టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు



విజయవాడ : క్రైస్తవ సమాధుల స్థలాల సేకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు ఉత్తర్వుల జారీ చేయడంపై టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ క్రిస్టియన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ... క్రిస్టియన్ అని చెప్పుకునే జగన్‌రెడ్డి చేయకలేకపోయిన పని సీఎం చంద్రబాబు చేశాడన్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి మెమరాండం ఇవ్వడం జరిగిందని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో క్రైస్తవుల సంక్షేమానికి 150 కోట్లు కేటాయించి సీఎం చంద్రబాబు క్రైస్తవుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారన్నారు. విదేశీ విద్య, సబ్సిడీ లోన్స్, జెరూసలేమ్ యాత్రకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాబోవు రోజుల్లో క్రైస్తవులకు మరిన్ని సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు అందిస్తారని చెప్పారు. పాస్టర్ల గౌరవ వేతనానికి కూడా నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొంగా సంజయ్ వర్మ పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలను క్రమబద్ధీకరించండి : బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు గత 30 ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలను వెంటనే ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు. గురువారం ఉదయం అసెంబ్లీలో మాట్లాడుతూ... 30 సంవత్సరాల నుంచి పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను రెగ్యులరైజ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2014 - 2019 టీడీపీ హయాంలో గానీ, వైసీపీ హయాంలో గానీ పేదవారికి తెల్ల పట్టాలు రెగ్యులరైజేషన్ చేస్తామని గతంలో అనేక జీవోలు ఇవ్వడం జరిగిందన్నారు. జీవోలు 74, 4, 105 ఇవ్వడం జరిగిందని, గత 30 సంవత్సరాల ముందు ఇచ్చిన పట్టాలకు కూడా ఇప్పటికీ రిజిస్ట్రేషన్లు లేకపోవడం బాధాకరమన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం మధురానగర్ తుంగం రాముల వారి వీధి, దేవినేని గాంధీపురం, పాకిస్తాన్‌కాలనీ, నందమూరి నగర్ వంటి ప్రాంతాలలో మూడు వేల నుండి 4 వేల పట్టాలు జీవో నెంబర్ 74తో 2019 జనవరిలో మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులన్నీ ఆగిపోయాయని, ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో ఆ పనులను చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎవరూ సహకరించటం లేదన్నారు. 40 సంవత్సరాల క్రితం పేదవారికి 40 గజాలు నుండి 50 గజాలు ఇచ్చిన పట్టాలకు కూడా ఇంతవరకు రిజిస్ట్రేషన్లు కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టి సారించి మంచి నిర్ణయం తీసుకోవాలని బొండా ఉమా కోరారు.



## స్థలాన్ని రీసర్వే చేయించి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకొస్తాం : ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఏడవ డివిజన్లోని కరెంటు బావి దగ్గర ఉన్న స్థలాన్ని రీ-సర్వే చేయించి ఆ స్థలాన్ని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. గురువారం ఉదయం ఆయన నియోజకవర్గ పరిధిలోని ఏడవ డివిజన్లోని కరెంటు బావి దగ్గర ఉన్న స్థలంలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగుతున్న పనులను పరిశీలించి ఇక్కడ ఇంకా ఎక్కువ స్థలం ఉండాలని అందువల్ల, ఈ స్థలాన్ని మున్సిపల్ అధికారులతో రి-సర్వే చేయించి అప్పుడు ప్రహరీ గోడ నిర్మాణం చేయిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.





పెనమలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయబడిన చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గురువారం బాధితులకు అందజేశారు. తాడిగడప మున్సిపాలిటీ స్థాయిలో మొత్తం రూ. 24,67,621 మంజూరు చేశారు.

## తక్షణమే రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి

విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించిన రహదారుల మరమ్మత్తుల గురించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తక్షణమే రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడు ఒక్క గుంట పూడ్చిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలోని రహదారులకు మోక్షం కలిగిందని కృష్ణ ప్రసాద్ అన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి

◆ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ స్పష్టీకరణ

ఒంగోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్‌లో గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ప్రపంచ జనాభాకు మత్స్య ఆహారాన్ని అందిస్తున్న మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర బీచ్ క్యారిడార్ కింద బీచ్‌లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీచ్‌ల అభివృద్ధితో ఆ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

మదనపల్లె, చైతన్యరథం: మదనపల్లె పట్టణంలోని గొల్లపల్లె బైపాస్ రోడ్డులో గురువారం చేపట్టిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ నాయకులు జాన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రామారావు కాలనీ, గౌతమీనగర్, చీకిలిగుట్ట, గొల్లపల్లె, ఎస్బీఐకాలనీ, గజ్జెలకుంట, తదితర ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. కార్యకర్తలందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలన్నారు. అప్పుడే పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రూ.5 లక్షల బీమా కూడా వర్తిస్తుందన్నారు. ఈ అంశాన్ని కార్యకర్తలు దృష్టిలో ఉంచుకుని సభ్యత్వం తీసుకోవాలంటూ జాన్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలకాయల శీనా, హోటల్ శ్రీరాములు, రెడ్డికుమార్, యర్రబల్లె వెంకటరమణారెడ్డి, మల్లికార్జున, రామకృష్ణ, జయరాం, సుబ్రహ్మణ్యం, విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.





గూడూరు నియోజకవర్గం తీరప్రాంతాలైన చిల్లకూరు మండలం గుమ్మలదిబ్బ, వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం, కొండూరుపాలెం గ్రామాల అభివృద్ధికి 4 కోట్ల 14 లక్షల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి కృతజ్ఞతలు తెలుపుతున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో

# మౌలిక వసతులు కల్పించాలి

◆ శాసనసభలో కోరిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



అమరావతి (చైతన్యరథం): రాపూరు మండలంలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చాలా ప్రాముఖ్యత ఉందని, ఈ పుణ్యక్షేత్రంలో మౌలిక వసతులు కల్పించాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో గురువారం ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ, ఈ ఆలయానికి నెల్లూరు, రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. స్వామివారి ఆలయానికి కూడా సంవత్సరానికి 12 నుండి 12.1/2 కోట్ల రూపాయల రాబడి ఉంటుందన్నారు. భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా కనీస మౌలికవసతులు కల్పించడం వల్ల భక్తుల సందర్శన మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. తద్వారా పర్యాటక రంగాన్ని కూడా పెంపొందించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. దేవస్థానం తరుపున వసతి గృహాల ఏర్పాటు, ఆదురుపల్లి - పెంచలకోనకు డబుల్ రోడ్డు, కొండపై నుండి వచ్చే జలపాతానికి చెక్ డ్యామ్, పార్కు ఏర్పాటు, భోజనశాలలో 1000 మంది కూర్చునే సామర్థ్యం, పోలీస్ చెక్ పోస్ట్ భవనం, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మొదలగు వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు.

# స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించడం అభినందనీయం

◆ సీఎం చంద్రబాబు, టీటీడీ పాలక మండలికి గాండ్ల సాధికార కమిటీ సభ్యుడు జగన్నాథం ధన్యవాదాలు

తిరుపతి, చైతన్యరథం : స్థానికులకు తిరుమల శ్రీవారి ప్రత్యేక దర్శనం కల్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ పాలకమండలికి రాష్ట్ర గాండ్ల సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన బీసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకపోయిందని, నేడు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో ఏర్పడిన పాలకమండలి తీసుకున్న నిర్ణయాలు హర్షనీయమని అన్నారు. ప్రత్యేకంగా స్థానికులకు దర్శన భాగ్యం కల్పించినందుకు బీసీ కులాల నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ మీడియా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తిరుపతికి రోజుకి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి వెళుతుంటారని, వారికి మెరుగైన సేవలు అందించాలని పాలకమండలి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. తిరుపతిలోని ఐదు ఆలయాలకే పరిమితమైన స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం మరలా కల్పించినందుకు మన వంతు సాయంగా భక్తితో వ్యవహరిద్దామని బీసీ కుల సంఘాల నాయకులు తెలిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

◆ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హర్షణీయం

◆ ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్ పాలసీతో సాంకేతిక విప్లవం

◆ దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టీకరణ

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

దర్శి (చైతన్యరథం): రాష్ట్ర సమగ్ర అభివృధి ఎన్డీయే కూటమితో సాధ్యమని, దానికి కట్టుబడి ఉన్నామని దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. గురువారం దర్శి పట్టణంలోని తన నివాసంలో గురువారం టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి పలువురికి రూ.26 లక్షల 41 వేల 131 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, మరికొందరికి రూ. 10 లక్షల ఎల్‌ఓసీలను అందచేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ, గురువారం అసెంబ్లీ సమావేశాలలో పలు కీలక నిర్ణయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం 3 రాజధానుల పేరిట రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టిందని విమర్శించారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయటానికి తమ నాయకుడు చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్ పాలసీ తీసుకొని రావటంతో ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది అని, ఇది నారా లోకేష్ కృషితోనే సాధ్యమన్నారు. ఇండియాలో స్మార్ట్ ఫోన్ లను తయారీ చేస్తున్న ఫాక్స్ కాన్, షావోమీ, జియోమీ, మైక్రోమ్యాక్స్, కార్బన్ అండ్ సెల్ కాన్ కంపెనీలు 2015లో తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్లాంట్‌లను ఏర్పాటు చేసి అనేకమందికి ఉపాధిని కల్పించామన్నారు. కడప, చిత్తూరు, నెల్లూరు లలో ఇప్పటికే శ్రీసిటీలను ఏర్పాటు చేసామని, నేడు కర్నూల్‌లో డ్రోన్ పరిశ్రమ, విశాఖపట్నంలో మెడికల్ డివైజ్ పరిశ్రమ లను ఏర్పాటు చేయబోతున్నట్లు నారా లోకేశ్ ప్రకటించటం అభినందనీయమన్నారు. తద్వారా రాబోయే 5 ఏళ్ళలో 5 లక్షల మందికి ఉపాధి కల్పించబోతున్నామని నారా లోకేష్ తెలపటం నిరుద్యోగుల పాలిట వరం అని లక్ష్మి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి గత ప్రభుత్వం తెచ్చిన చెత్త సంస్కరణలను ఎత్తివేసి అనేక బిల్లులను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. నేడు మహిళలకు ఒక శుభవార్తగా చెప్పవచ్చు ప్రతి ఇంటికి ప్రతి వ్యాపార సంస్థకు గత వైసిపి ప్రభుత్వం వేసిన చెత్త పన్నులు తొలగిస్తూ నేటి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానించడం శుభ పరిణామం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఒక్కో ఇంటికి 20 నుండి 50 రూపాయల వరకు, వ్యాపార సంస్థలకు వంద నుండి పదివేల వరకు చెత్త పన్నులు వసూలు చేసి కోట్లాది రూపాయల ప్రజల రక్తాన్ని పీల్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెత్త పన్నులు తొలగిస్తామని ఇచ్చిన హామీని అమలు చేసే క్రమంలో నేడు అసెంబ్లీలో చెత్త పన్ను తొలగిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం ఆనందకరమని అన్నారు. గత వైసిపి పాలకులు బలవంతంగా చెత్త పన్నులు వసూలు చేయడం, చెల్లించని వారికి కుళాయి కనెక్షన్‌లు, విద్యుత్ కనెక్షన్‌లు నిలిపివేసి ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిందని మండిపడ్డారు. అందుకే ప్రజల ఆకాంక్షల కనుగుణంగా చెత్త పనులు తొలగిస్తున్నామని అసెంబ్లీలో సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు మండలాల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి

◆రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై గురువారం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా జరిగిన చర్చలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందకరమన్నారు. రాయలసీమ ప్రజల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబుతోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు సాధ్యమని రాయలసీమ ప్రజల నమ్మకం పెట్టుకున్నారన్నారు. నేడు ఆ నమ్మకం నిజమైందన్నారు. వెనుకబడిన రాయలసీమలో ఎన్నో పరిశ్రమలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు. తాగు, సాగునీరు కల్పనలోనూ సీఎం చంద్రబాబు పాత్రే కీలకమన్నారు. ప్రస్తుతం రాయలసీమలో జరిగిన అభివృద్ధి అంతా చంద్రబాబు చలువేనని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోనూ పాలాభిషేకాలు చేయించుకుని, రాయలసీమ వాసులను జగన్ మోసం చేశాడని మండిపడ్డారు. జగన్ రాయలసీమ ద్రోహిగా ప్రజల్లో మిగిలిపోయాడన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం.. గురువారం సభలో బిల్లు ప్రవేశపెట్టడం చాలా ఆనందకర విషయమని మంత్రి సవిత తెలిపారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హర్షణీయం

◆అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీమ బిడ్డగా రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు తనకు గర్వకారణంగా ఉందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన అసెంబ్లీలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానంపై ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా రాయలసీమ ప్రజలు, ముఖ్యంగా సీనియర్ న్యాయవాదులు కోరుకొంటున్న హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడం శుభపరిణామమన్నారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు రాయలసీమలో హైకోర్టు బెంచ్‌కు స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు తొలి అడుగు కూడా వేశారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో న్యాయ రాజధానిని కర్నూలులో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిలు హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పి రాయలసీమ వాసులను నిలువునా మోసం చేశారన్నారు. అప్పటి 22 మంది వైసిపి ఎంపీలు హై కోర్టు ఏర్పాటుపై ఐదేళ్లలో ఒక్కసారి కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన దాఖలాలు లేవన్నారు. ఒకవైపు జగన్మోహన్ రెడ్డి న్యాయ రాజధానిని కర్నూలులో ఏర్పాటు చేస్తానని ప్రకటనలు ఇస్తుండగానే, అదే ప్రభుత్వం ఏపీ జ్యుడీషియల్ అకాడమీని మంగళగిరిలో స్థాపిస్తున్నట్లు జి.ఓ. ఇవ్వడం అత్యంత మోసపూరితమన్నారు. జ్యుడీషియల్ అకాడమీ మంగళగిరిలో ఏర్పాటైన విషయంపై రాయసీమ వాసులందరూ అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టే ఆలోచన గతంలో ఉండేదని, ప్రస్తుతం ఆ ఆలోచన విరమించుకుంటున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2022 నవంబర్ 28న సుప్రీంకోర్టుకు తెలిపిందని కాలవ స్పష్టం చేశారు. కర్నూలులో హై కోర్టు ఏర్పాటు చేసే ఆలోచన ఏ మాత్రం లేదని స్వయంగా జగన్ రెడ్డి సుప్రీంకోర్టుకు విన్నవించడం ద్వారా రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయాడన్నారు.

చంద్రబాబు నాయుడు ప్రజాగళంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. వివిధ రాష్ట్రాలు ఆయా ప్రాంతాల అవసరాలనుబట్టి , భౌగోళికంగా హైకోర్టుకు ఉన్న దూరాన్ని బట్టి జనాభా ప్రాతిపదికన హైకోర్టు బెంచ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకొంటుంటాయన్నారు. మన రాష్ట్ర జనాభా సుమారు 4.95 కోట్లయితే అందులో రాయలసీమ జనాభా 1.59 కోట్లుగా ఉందన్నారు. రాష్ట్ర విస్తీర్ణంలో రాయలసీమ భూభాగం 43 శాతంగా ఉందన్నారు. అందువల్ల రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చాలా అత్యవసరమని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆయన విన్నవించారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

◆మంత్రి అనగానికి శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ వినతి

అమరావతి (చైతన్యరథం): శింగనమల నియోజవర్గం బుక్కరాయసముద్రం మండలంలోని పలు కాలనీలలోని పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదుకి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం వినతిపత్రం అందజేశారు. అలాగే ఉల్లికల్లు, ఉల్లికంటి గ్రామస్తులకు పునరావాసం , ఆర్‌ఆర్ ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వినతి పత్రం అందజేశారు.

అనంతరం నియోజవర్గంలోని బీసీ, ఎస్సీ స్కూల్స్ , హాస్టల్స్ లోని సౌకర్యాలు, అభివృద్ధి కొరకు నిధులు ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం అందజేశారు.



అలాగే నార్పల మండలంలోని గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవ సన్నిధిని పుణ్యక్షేత్రంగా గుర్తించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి వినతి పత్రం అందజేశారు. శ్రీ గూగూడు కుల్లాయిస్వామి సన్నిధి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని నార్పల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడం వలన ఆ మండలాలకు కేంద్ర, రాష్ట్ర నిధులను కేటాయించి, ప్రత్యేకంగా తాగు, సాగు నీరు సమస్యను పరిష్కరించాలని కోరారు. నియోజవర్గంలోని పలు అంశాలపై రాష్ట్ర మంత్రులకు నివేదించిన వినతి పత్రాల పట్ల మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.



# హజ్ యాత్రికులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

◆మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచన

◆హజ్ యాత్ర-2025 ఏర్పాట్లపై మంత్రి సమీక్ష

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికుల కోసం అమలు చేస్తున్న రూ.లక్ష రాయితీ సౌకర్యాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కోరారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో హజ్ యాత్రకు వెళ్ళే వారి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్ర-2025కు వెళ్లే యాత్రికులకు సంబంధించి ఏర్పాట్లపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ పేషీ కార్యాలయంలో సమీక్ష జరిగింది. మదనపల్లె శాసనసభ్యుడు షాజహాన్ బాషా, గుంటూరు శాసనసభ్యుడు నజీర్ అహ్మద్ తోపాటు మైనార్టీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల అధిపతులతో హజ్ యాత్ర ఏర్పాట్లకు సంబంధించి మంత్రి ఫరూక్ చర్చించారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థికసాయం అందిస్తున్నదని, హజ్ యాత్రకు వెళ్లే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లపై అలస్యానికి తావివ్వకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ కార్యాచరణబద్ధంగా చర్యలు చేపట్టాలని మైనార్టీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల అధిపతులను మంత్రి ఆదేశించారు.

# రాయలసీమ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సీఎం చంద్రబాబు

◆ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ

◆కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హర్షం



అమరావతి (చైతన్యరథం): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నాయకుడు చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా మంత్రి వర్గంలో దీనిపై తీర్మానం చేయడం, మండలిలో బిల్లు ప్రవేశపెట్టడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కూడా అదేనన్నారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానులంటూ ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు తప్ప.. చేతల్లో చూపలేదన్నారు. అందుకే న్యాయవాదులతో పాటు రాయలసీమ ప్రజల్లో ఒకింత ఆగ్రహం ఉండేదన్నారు. ఎన్నికల ముందు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీ మేరకు టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు మొదలు పెట్టిందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు మొదలు పెట్టాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాసినందుకు సునీత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలోనూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంతానికి ఇక నుంచి అన్నీ మంచి రోజులే ఉంటాయని సునీత అన్నారు.

# సీఎం చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మడకశిర ఎమ్మెల్యే రాజు

అమరావతి (చైతన్యరథం): మడకశిర మండల పరిధిలోని ఆర్.అనంతపురం గ్రామ సమీపంలో మందుగుండు, పిరంగుల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం శుభవార్త తెలపడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలోని మడకశిర నియోజకవర్గం కరువు కాటకాలకు నిలయమైన, మారుమూల ప్రాంతమన్నారు. కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిరలో మందుగుండు, పిరంగుల పరిశ్రమ ఏర్పాటుకు మొదటి దశగా రూ 1500 కోట్లు పెట్టుబడికి ప్రభుత్వం తెలిపిందన్నారు . ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీలో విడతలవారీగా ఒక్కొక్కటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ శుభ సందర్భంలో సిఎం చంద్రబాబుకు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

